# వాస్తవం
డెయిలీ.కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
బుధవారం 16.09.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు

**రూ.2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీలు**

**ప్రకటించిన కేంద్రం**

ఎండీఆర్ (మర్చంట్ డిస్కౌంట్ రేట్)గా పిలిచే ఈ ఛార్జీలు వ్యాపారులు మాత్రమే చెల్లించాలి

వినియోగదారులు ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు

వచ్చే అక్టోబర్ 15 నుంచి ఈ ఛార్జీలు అమలులోకి

02




# తెలంగాణలో తెలుగుదేశం

## కొత్త మీడియాలు, కొత్త పార్టీల ఎంట్రీ అందుకేనా?



- ఇప్పటికే ఓ ప్రముఖ టీవీ యాజమాన్యంలో చినబాబు మనిషి పాగా?
- త్వరలో రాబోతున్న తెలంగాణ ముసుగు పత్రిక
- వచ్చే ఎన్నికల కోసం ఇప్పటినుంచే కదులుతున్న పావులు
- తెలంగాణ గడ్డ మీద కేసీఆర్ అనే మొక్కను మొలవనీయ అనే రేవంత్ శపథాల వెనక మర్మం ఏంటి?
- పెద్ద మీడియా ఉండగా దగ్గరి బంధువుతో మరో కొత్త పత్రిక ఎందుకు?




03

మీడియా బలం..బలహీనత బాగా తెలిసిన చంద్రబాబు తన ప్రణాళిక అమలు కోసం ముందుగా తెలంగాణ మీడియాలో తన బలాన్ని పెంచుకునే ఎత్తుగడ వేస్తున్నట్లుగా అనుకోవచ్చు. అదేవిధంగా తెలంగాణలో దమ్మున్న పత్రికగా గొప్పలు చెప్పుకునే ఓ ప్రధాన మీడియాని తెలంగాణ వ్యతిరేక మీడియాగానే జనం నమ్ముతున్నారు. ఈ మీడియా తెలుగుదేశంకి వంతపాడే మీడియా అని తన రంగును తనే బయటపెట్టుకుంటూ వస్తోంది. మరి ఇలాంటి మీడియాలో వచ్చే కథనాలు తెలంగాణలో తెలుగు దేశం కూటమి పోటీ చేస్తే ఉపయోగపడకపోగా వ్యతిరేకంగా మారే ప్రమాదం ఉంది.అందుకే ఈ మీడియా మరో కొత్త రకం ఎత్తు వేసినట్లుగా అను మానాలు వ్యక్తమవుతున్నాయి. తాము నిజం రాసినా అది అబద్ధం అనుకునేంతగా తమ రాతలతో జనాభిప్రా యం ఉన్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో జనాన్ని నమ్మించే దెట్లా? అని తెలం గాణ ముసుగు వేసుకుని మరో మీడియాని తీసుకు వస్తాం దని జర్నలిస్ట్ సర్కిల్లో ప్రచారం జరుగు తోంది. తమకి అత్యంత దగ్గర బంధువుతో ఇంకో పేరుతో తెలంగాణ ముసుగుతో ఓ పత్రికను అతి త్వరలో జనం మీద రుద్దబోతోంది.

మరో రెండేళ్లలో తెలంగాణలో ఎన్నికల సమరం ఉంటుంది. మరి ఈ రెండేళ్లలో తాము అనుకున్న చీకటి జర్నలిజంతో జనాన్ని ఎలా నమ్మించాలి? అనే విషయంలో వివిధ రాజకీయ పార్టీలు మథనపడుతున్నట్లుగా తెలుస్తోంది.ఇప్పటికో అధికార,ప్రతిపక్షాలు మీడియాలను, సోషల్ మీడియాలను, యూట్యూబ్ ఛానెళ్లను కొనుగోలు చేసి జనం మీద అభిప్రా యాలను రుద్దేస్తున్నాయి.జనం మదిలో తమకు అనుకూలంగా నిజమో.. అబద్ధమో కలగలిపి నింపే ఎత్తుగడలో ఉన్నాయి.అయితే ఈ రకం ఎత్తు గడలు..వ్యూహాలు పనిచేస్తాయో లేదోననో ఆందో ళన రాజకీయ పార్టీల్లో నెలకొంది. అందుకే తెలంగాణలో మరో కొత్త రకం మీడియాలు వివిధ రంగులు పూసుకుని జనంలోకి రావడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నాయనే గుసగుసలు విన్పిస్తు న్నాయి.

# మెరిసిన శాంసన్, నితీశ్


### టీ20 సిరీస్ టీమిండియా వశం

**ఢిల్లీ:** మూడు టీ20ల సిరీస్‌లో జోరు చూపిస్తున్న భారత్.. వరసగా రెండో మ్యాచ్‌లోనూ అఫ్గనిస్థాన్‌ను చిత్తు చేసింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో నితీశ్ రెడ్డి(3-35) బంతితో రాణించగా.. ఆపై ఓపెనర్లు అభిషేక్ శర్మ(39) సంజూ శాంసన్(57)లు దంచేశారు. అర్ధ శతకంతో విరుచుకుపడిన సంజూను రషీద్ ఖాన్ బోల్తా కొట్టించినా వైస్ కెప్టెన్ తిలక్ వర్మ(15 నాటౌట్) సాయంతో ఇషాన్ కిషన్(38 నాటౌట్) లాంఛనం ముగించాడు. ఏడు వికెట్ల విజయంతో సిరీస్‌ను పట్టేసింది టీమిండియా. ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్‌ల నుంచి తేరుకున్న టీమిండియా స్వదేశంలో గర్జించింది. అఫ్గనిస్థాన్‌పై వరసగా రెండు విజయాలతో టీ20ల సిరీస్‌ను గెలుచుకుంది భారత్. తొలి మ్యాచ్‌లో 7 వికెట్లతో నెగ్గిన అయ్యర్ సేన.. ఈసారి వికెట్ల తేడాతో విక్టరీ కొట్టింది. 160 పరుగుల ఛేదనలో ఓపెనర్లు అభిషేక్ శర్మ(39), సంజూ శాంసన్(57) మెరుపు ఆరంభమిచ్చారు. రెండు ఓవర్లలోనే నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 47 రన్స్ పిండుకుందీ ద్వయం. అభిషేక్ ఔటైనా.. తనమార్క్ షాట్లతో అలరించిన శాం సన్ అర్ధ శతకం బాదాడు. అయితే.. రషీద్ ఖాన్ ఓవర్లో సిక్సర్‌కు యత్నించి సంజూ బౌండరీ వద్ద నబీ చేతికి చిక్కాడు. ఆ తర్వాతి రషీద్ ఓవర్లోనే శ్రేయాస్ అయ్యర్ (11)ను డైవింగ్ స్లిప్ క్యాచ్‌తో వెనక్కి పంపాడు. వెంట వెంటనే రెండు వికెట్లు పడినా.. ఇషాన్ కిషన్(38 నాటౌట్) ఒత్తిడికి లోనవ్వలేదు. అప్పటికే విజయం ఖరారు కాగా వైస్ కెప్టెన్ తిలక్ వర్మ(15 నాటౌట్)తో కలిసి లాంఛనం పూర్తి చేశాడు ఇషాన్. 15వ ఓవర్లో బౌండరీతో జట్టును గెలిపించాడీ చిచ్చరపిడుగు. 7 వికెట్లతో జయభేరి మోగించిన్ మెన్ ఇన్ బ్లూ మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ పట్టేసింది. నామమాత్రమైన మూడో టీ20 సెప్టెంబర్ 17న జరుగనుంది.టాస్ ఓడిన అఫ్గనిస్థాన్‌కు మొదటి ఓవర్లోనే షాకిచ్చాడు అర్ష్‌దీప్ సింగ్. తొలి మ్యాచ్‌లో డకౌటైన ఓపెనర్ రహ్మనుల్లా గుర్బాజ్(0)ను అతడు సున్నాకే పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత నితీశ్ రెడ్డి(3-35) ఓవర్లో కెప్టెన్ ఇబ్రహీం జద్రాన్(37)పెద్ద షాట్ ఆడి రవి బిష్ణోయ్ చేతికి చిక్కాడు. ధాటిగా ఆడుతున్న సెడీకుల్లా అటల్(12)ను రవి బిష్ణోయ్ ఔట్ చేయగా.. గుల్బదిన్(10), డార్విష్ రసూలీ(26)లు విఫలమయ్యారు.గత మ్యాచ్‌లో యాభై కొట్టిన అజ్మతుల్లా ఒమర్‌జాయ్(11)ను అక్షర్ వెనక్కి పంపాడు. అయితే.. మాజీ కెప్టెన్లు మొహమ్మద్ నబీ (20), రషీద్ ఖాన్(28)లు బాధ్యతగా ఆడారు. వీరిద్దరి పోరాటంతో కాబూలీ టీమ్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేయగలిగింది.



### ఏపీ మాజీ డిప్యూటీ సీఎం

# ఆళ్ల నాని కన్నుమూత



**విశాఖపట్నం, సెప్టెంబర్ 15:** ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్(ఆళ్ల నాని) కన్నుమూశారు. 57 ఏళ్ల నాని మంగళవారం విశాఖలో గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. 1969 డిసెంబర్ 30న పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో ఆళ్ల నాని జన్మించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు అమెరికా, రెండో కుమారుడు ఇంగ్లండ్‌లో విద్యాభ్యాసం చేశారు. 1994లో కాంగ్రెస్ పార్టీ తరఫున రాజకీయ అరంగేట్రం చేసిన నాని.. అదే ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటమి చవి చూశారు. 1999లో ఎన్నికల్లో మరో సారి ఓటమి ఎదురైంది.ఆ తర్వాత 2004లో టీడీపీ అభ్యర్థి అంబికా కృష్ణపై గెలిచి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. 2004- 2013 వరకు ఏపీ శాసనసభలో కాంగ్రెస్ సభ్యుడిగా పనిచేశారు. 2013లో కాంగ్రెస్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014 ఎన్ని కలలో వైసీపీ తరఫున అసెంబ్లీ బరిలోకి దిగి ఓటమి పాలయ్యారు. 2017లో ఎమ్మెల్సీగా ఎన్నిక య్యారు. 2019 ఎన్నికలలో ఏలూరు నియోజకవర్గం నుంచి వైసీపీ తరఫున పోటీచేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఏపీలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్యాబినెట్లో ఉప ముఖ్య మంత్రిగా, వైద్యారోగ్య శాఖ మంత్రి గా బాధ్యతలు నిర్వహించారు. 2024 ఎన్నిక ల్లో వైసీపీ తరఫున ఓడిన ఆళ్ల నాని.. 2024 ఆగస్టు 17న ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత 2025 ఫిబ్రవరి 13న తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆళ్ల నాని మృతితోవిషాద ఛాయలు అలముకున్నాయి.

# వచ్చేది మా ప్రభుత్వమే

**వందరోజుల హామీలను వెయ్యి రోజులైనా నెరవేర్చని కాంగ్రెస్..**

**నిలదీస్తామనే భయంతో సస్పెన్షన్..రేవంత్ అవినీతిపై రాహుల్‌గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదు?**

**బీజేపీ అధికారంలోకి వచ్చే ప్రసక్తేలేదు..ఎన్డీటీవీ ఇంటర్వ్యూలో కేటీఆర్**



5లో..

'కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పూర్తయింది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. మళ్లీ ప్రజలంతా వచ్చే రెండేండ్లలో బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని చూస్తున్నారు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలను వెయ్యిరోజులైనా నెరవేర్చకపోవడంతో ప్రధాన ప్రతిపక్షంగా తాము నిలదీస్తామన్న భయంతోనే తమను అసెంబ్లీ సమావేశాల నుంచి సర్కార్ సస్పెండ్ చేసిందని విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన జాతీయ మీడియా ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై మాట్లాడారు.

**వలిగొండ** మండల కేంద్రంగా రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న పటణం. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రధాన వ్యాపార కేంద్రంగా కొనసాగుతోంది. నిత్యవసర వస్తువుల కొనుగోలు కోసం ప్రతిరోజు అనేక గ్రామాల నుంచి ప్రజలు వలిగొండకు వస్తుంటారు. పట్టణంలో జనాభా పెరుగుతున్న కొద్దీ వ్యాపారాలు కూడా విస్తరిస్తు న్నాయి కానీ ఇంతటి ప్రాధాన్యత కలిగిన వలిగొం డ పట్టణంలో కూరగాయల మార్కెట్‌కు మాత్రం ఇప్పటికి సరైన సౌకర్యం లేకపోవడం ప్రజలను ఇబ్బందిపెడుతోంది.

# వలిగొండకు కూరగాయల మార్కెట్ ఎప్పుడో?

- పట్టణం పెరుగుతోంది.. జనాభా పెరుగుతోంది.. కానీ మార్కెట్ సౌకర్యం మాత్రం కరువు
- రోడ్లపైనే కూరగాయల వ్యాపారం.. రైతులకు ఇబ్బందులు.. వినియోగదారులకు అవస్థలు
- ప్రజల సమస్యపై అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలంటూ ఉన్న స్థానికులు



**రాపోలు పవన్ కుమార్**
వాస్తవం పత్రిక వలిగొండ రిపోర్టర్
99496 63610

పబ్లిక్ వాయిస్ వాస్తవం



**వలిగొండ** మండల కేంద్రంగా రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న పటణం. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రధాన వ్యాపార కేంద్రంగా కొనసాగుతోంది. నిత్యవసర వస్తువుల కొనుగోలు కోసం ప్రతిరోజు అనేక గ్రామాల నుంచి ప్రజలు వలిగొండకు వస్తుంటారు. పట్టణంలో జనాభా పెరుగుతున్న కొద్దీ వ్యాపారాలు కూడా విస్తరిస్తు న్నాయి కానీ ఇంతటి ప్రాధాన్యత కలిగిన వలిగొం డ పట్టణంలో కూరగాయల మార్కెట్‌కు మాత్రం ఇప్పటికి సరైన సౌకర్యం లేకపోవడం ప్రజలను ఇబ్బందిపెడుతోంది.పట్టణంలో ప్రత్యేకంగా కూర గాయల మార్కెట్ లేకపోవడంతో కూరగా యలు విక్రయించే చిరు వ్యాపారులు తమకు అను కూల మైన ప్రాంతాల్లో రోడ్ల పక్కన వీధుల్లో ఖాళీ ప్రదేశాల్లో దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపా రం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ఒకవై పు వ్యాపారులకు స్థలం లేక ఇబ్బందులు మరోవైపు కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజల కు ఇబ్బందులు ఇంకోవైపు. రోడ్లపై రద్దీతో వాహ నాదారులకు తిప్పలు.. ఇలా సమస్య రోజురోజుకు పెరుగుతున్నా దీనికి శాశ్వత పరిష్కారం ఎప్పుడు చూపిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### రైతు పండిస్తాడు.. కానీ అమ్ముకునే మార్కెట్ ఎక్కడ?

వలిగొండ మండలంలో వ్యవసాయమే ప్రధాన జీవనాధారం అనేకమంది రైతులు వివిధ రకాల పంటలతో పాటు కూరగాయలను కూడా సాగు చేస్తున్నారు. రైతు నెలల తరబడి కష్టపడి పంటను పండిస్తాడు .అంత చేతికి వచ్చిన తర్వాత దానిని ఎక్కడ అమ్ముకో వాలని సమస్య మొదలవుతోం ది.స్థానికంగా సరైన మార్కెట్ సౌకర్యం ఉంటే రైతు లు తమ కూరగాయలను తీసుకొచ్చి నేరుగా విక్రయించుకునే అవకాశం ఉంటుంది కానీ మార్కె ట్ సౌకర్యం లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు పంటను తరలించాల్సిన వస్తుంది. దీంతో రవాణా ఖర్చులు పెరగడంతో పాటు మధ్యవర్తులపై ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతు కష్టానికి తగిన ధర రావా లంటే పంటకు మార్కెట్ అవసరం మార్కెట్ లేకపోతే రైతు పరిస్థితి ఏంటి అనే ప్రశ్న ఇప్పుడు వేధిస్తోంది.

### వినియోగదారుల పరిస్థితి కూడా అంతే

కూరగాయల మార్కెట్ లేకపోవడం కేవలం రైతుల సమస్య మాత్రమే కాదు పట్టణ ప్రజలు చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చే వినియోగదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఒకే ప్రాం తంలో అన్ని రకాల కూరగాయలు లభించే విధంగా మార్కెట్ లేకపోవడంతో ప్రజలు ఒక్కో చోట ఒక్కొక్క కూరగాయ కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీంతో సమయం వృథా కావడంతో పాటు ధరలను పోల్చుకొనే అవకాశం కూడా లేకుండాపోతోంది. ప్రత్యేక మార్కెట్ ఉంటే రైతులు వ్యాపారులు ఒకే చోట ఉండడంతో వినియోగదారు లకు కూడా సౌకర్యంగా ఉంటుంది. కూరగాయల ధరల్లో పోటీ ఏర్పడే అవకాశం ఉండటంతో ప్రజ లకు కొంత మేరకు అందుబాటు ధరలకు కూర గాయలు లభించే అవకాశం ఉంటుంది . కూర గాయల మార్కెట్లో ప్రభుత్వం మడిగలు కట్టించి కిరాయికి ఇస్తే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కిరాయి ఉండును ప్రైవేటు వ్యాపారులు మడిగల కిరాయి 16 వేల నుండి సుమారు 20 వేల వరకు కిరాయిలు కడుతున్నారు. కూరగాయల వ్యాపార స్తులు హైదరాబాద్ మార్కెట్ కు వెళ్లి నాణ్యతలేని కూరగాయలు తెచ్చి ఏ ఒక్క కూరగాయలకు ధరల పట్టిక బోర్డు పెట్టకుండా వారికి నచ్చినంత ధరల కు అమ్ముతున్నారు .వీరిని అడిగే వారే లేరు. వారిదే ఇష్టారాజ్యం.వలిగొండ రేగులకుంట సర్వే నెంబర్ 7లో కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు తన సొంత డబ్బు లతో 17 గదులను నిర్మించి మార్కెట్ గా నిర్మిం చాలని సూచించారు. గత పాలకులు సరిగ్గా పట్టిం చుకోకపోవడంతో గదులు పూర్తిగా శిథిల అవస్థకు చేరాయి. ప్రస్తుతం పాలకులు పట్టించు కోని ఎమ్మె ల్యే పేరు నిలబెట్టాలని ప్రజలు కోరుతున్నారు. గదులను గ్రామపంచాయతీ బడ వ్యాపారులకు సరుకును నిలువ చేసుకోవడం కోసం గోదాము లుగా మార్చి కిరాయికి ఇచ్చారు. ఇప్పుడు తన సొంత గ్రామమైన కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న క్రమం లో మార్కెట్ ఓపెన్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.




**రైతు అప్పిడి వెంకట్ రెడ్డి దాసి రెడ్డి గూడెం**



**ఇతని పేరు ఎల్ రమేష్ .ఇతను రామన్నపేట గ్రామం నుండి నిత్యం ప్రతిరోజు ఉదయాన్నే 6:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్ముకొని వెళ్తాను గత 20 సంవత్సరాల నుండి వలిగొండకు నిత్యం ఆకుకూరలు రోడ్డుపైనే అమ్ముకొని వెళ్తుంటాడు.**

# యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు..

**రూ.2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీలు**
**ప్రకటించిన కేంద్రం**
**ఎండీఆర్ (మర్చంట్ డిస్కౌంట్ రేట్)గా పిలిచే ఈ ఛార్జీలు వ్యాపారులు మాత్రమే చెల్లించాలి**
**వినియోగదారులు ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు**
**వచ్చే అక్టోబర్ 15 నుంచి ఈ ఛార్జీలు అమలులోకి**



**ఢిల్లీ :** యూపీఐ లావాదేవీలపై వసూలు చేసే ఛార్జీలపై కేంద్రం స్పష్టతనిచ్చింది. రూ.2,000 దాటిన యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీలు వసూలు చేయను న్నట్లు కేంద్రం ప్రకటించింది. ఎండీఆర్ (మర్చంట్ డిస్కౌంట్ రేట్)గా పిలిచే ఈ ఛార్జీలు వ్యాపారులు మాత్రమే చెల్లించాలి. వినియోగదారులు ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ అంశంపై ఎన్‌పీసీఐ (ద నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కీలక వివరాల్ని వెల్లడించింది. దీని ప్రకారం వచ్చే అక్టోబర్ 15 నుంచి ఈ ఛార్జీలు అమలులోకి వస్తాయి. యూపీఐ నుంచి మర్చంట్స్‌కు చేసే చెల్లింపు లపైనే ఈ ఎండీఆర్. అలాగే, యూపీఐ నుంచి బ్యాంకు లకు, యూపీఐ అకౌంట్లకు చేసే చెల్లింపులు ఎప్పట్లాగే ఉచితం. నిబంధనల ప్రకారం అర్హులైన వ్యాపారులకే ఇది వర్తిస్తుంది. అలాగే, కొన్ని చిన్న వ్యాపారాలు, ప్రత్యేక, అత్యవసర సేవలకు ఈ విషయంలో మినహా యింపు ఉంటుంది. ఈ ఛార్జీలకు సంబంధించి వినియోగదారులకు ఎలాంటి భారం పడదు. రూ.2,000 దాటి చేసే యూపీఐ చెల్లింపులపై, ప్రతి లావాదేవీపై 0.4 శాతం ఎండీఆర్‌ను వ్యాపారులే చెల్లించాలి. గరిష్టంగా రూ.300 వరకే ఉంటుంది. సగటు ఛార్జీలు ఇలా ఉంటాయి. రూ.3,000 లావాదేవీపై రూ.12, రూ.50,000 లావాదేవీపై రూ.200, రూ.75,000 లావాదేవీపై రూ.300 డీపీఆర్ చెల్లించాలి. రూ.75,000 దాటినా సరే.. గరిష్టంగా ఒక లావాదేవీపై రూ.300 మాత్రమే ఛార్జీ ఉంటుంది. ఎన్‌పీసీఐ చెబుతున్న వివరాల ప్రకారం 95 శాతం యూపీఐ లావాదేవీలు రూ.2,000 కంటే తక్కువగానే ఉంటున్నాయి. అందువల్ల 5 శాతం లావాదేవీలపైనే ఈ ఛార్జీలు ఉంటాయి.వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులకు ఈ విషయంలో పీ2పీఎం కింద మినహాయింపు ఉంటుంది. అలాగే, క్యూఆర్ కోడ్ ద్వారా నెలకు రూ.1 లక్ష లావాదేవీ దాటిన వాటిపైనే ఎండీఆర్ చార్జీలుంటాయి. అది రూ.లక్ష లావాదేవీ మూడు నెలలు వరుసగా దాటితే వారిని పెద్ద వ్యాపారులుగా పరిగణిస్తారు.

సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను

వాస్తవం




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా

# తెలంగాణలో తెలుగుదేశం

- కొత్త మీడియాలు, కొత్త పార్టీల ఎంట్రీ అందుకేనా?
- ఇప్పటికే ఓ ప్రముఖ టీవీ యాజమాన్యంలో చినబాబు మనిషి పాగా?
- త్వరలో రాబోతున్న తెలంగాణ ముసుగు పత్రిక
- వచ్చే ఎన్నికల కోసం ఇప్పటినుంచే కదులుతున్న పావులు
- తెలంగాణ గడ్డ మీద కేసీఆర్ అనే మొక్కను మొలవనీయ అనే రేవంత్ శపథాలు వెనక మర్మం ఏంటి?
- పెద్ద మీడియా ఉండగా దగ్గరి బంధువుతో మరో కొత్త పత్రిక ఎందుకు?






ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా ... ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండేదే మీడియా. ఇదంతా బయట చెప్పకోవడానికేనా? మీడియా అజెండా ఇంకేదైనా ఉందా? అనే ప్రశ్నలు.. విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి.స్వాతంత్ర్యం పూర్వం..స్వాతంత్ర్యం అనంతరం ఉన్న మీడియాలపైన కూడా ప్రశంసలు..విమర్శలు ఉన్నాయి. ఇదంతా గతం.అయితే తెలుగునాట నేడు అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణిలో ఉన్న మీడియాలు జనం కోసమే పనిచేశాయా? అసలు వాటి పుట్టుక నుంచి నేటి వరకు ఆయా మీడియాలు నిష్పక్షపాతంగా ..నిజాయితీ జర్నలిజాన్నే కొనసాగించాయా? అంటే ఔనని చెప్పలేం.పార్టీల పుట్టుక, నాయకుల ఎదుగుదల వెనక ఎదో ఒక పత్రిక తన అక్షరాల మాటున జనం అభిప్రాయాలను మార్చే కుయుక్తులకు పాల్పడ్డాయని చెప్పుకోవడానికి కొంత ఇబ్బందిగానే ఉంటుంది.ప్రతీ పత్రిక పుట్టు.. దాని గమనం పరిశీలిస్తే ఏదో ఒక రాజకీయ పార్టీ,రాజకీయ నేతను అందలం ఎక్కించాలనే లోపాయికారి జర్నలిజాన్నే కొనసాగించాయి.అయితే సామాన్యపాఠకుడికి కూడా అక్షరాల మాటున అర్థం తెలిసే బరితెగించిన పాత్రికేయాన్ని గత 20 యేండ్ల ముందు వరకు కొనసాగించలేదని చెప్పవచ్చు.అయితే గడిచిన 20 యేండ్ల నుంచి పాత్రికేయం తన రంగును మెల్లిమెల్లిగా తనే బయటపెట్టుకుంటూ వస్తోంది.తాము ఎవరికోసం పనిచేస్తున్నామో తామే తన ముసుగు తెరలను తొలగించుకుంటూ వచ్చింది. ఇప్పుడు అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణిలో ఉన్నవి నగ్న మీడియాలుగానే జనంలో గుర్తింపు పొందుతున్నాయని చెప్పుకోవడం కొంత బాధాకరమే.ఇప్పుడు రెండు రకాల మీడియాలు ఉన్నాయి.ఒకటి ప్రజల కోసం పనిచేసేవి. రెండు రాజకీయ పార్టీ కోసం పనిచేసేవి.ఇందులో ప్రజల కోసం పనిచేసేవి కేవలం ఒక శాతం ఉండగా..మిగతా 99శాతం అగ్రశ్రేణి మీడియాలు తమ రాజకీయ పార్టీల శ్రేయస్సుకోసం పనిచేసేవి. ఇందులో నేరుగా ఒక్కో రాజకీయ పార్టీకి ఒక్కో మీడియా ఏర్పడింది.అందులో తమ పార్టీ డప్పు కొట్టుకుంటారు.ఇలాంటి మీడియాలకు ఆ పార్టీల అభిమానులు,కార్యకర్తలు పాఠకులుగా ఉంటారు. ఇలాంటి మీడియాలతో నష్టం లేదు.ఎందుకంటే ఇష్టం ఉన్నవారు చూస్తారు..లేదంటే మానేస్తారు. ఇక నిష్పక్షపాత జర్నలిజం ముసుగేసుకున్న వాటితోనే అసలు ప్రమాదం.తాము జనం కోసం పాత్రికేయం చేస్తున్నామని,మాది నిష్పక్షపాత పాత్రికేయం అంటూ బయటికి గొప్పలు చెబుతూ ఓ పార్టీకి వంతపాడటం..ఓ నేతకు ఊడిగం చేయడం వీటి నైజం.ఇలాంటి మీడియాల పని ఒక్కటే.. నిష్పక్షపాత ముసుగు వేసుకుని నిత్యం నీతులు చెబుతూ..నిజాన్ని కప్పిపెడుతూ..తమకు నచ్చిన నేతను అందలం ఎక్కించడానికి కాపుకాచుకుని అక్షరాలను పూర్తిగా అమ్ముకునేవి.అయితే మేక తోలు కప్పుకుంటే పులి..పులి కాకుండా పోదు.ఆకలి మేల్కొన్నప్పుడు పులి బయటకు రాకమానదు. పులి పులే..మేక మేకే.. ముసుగేసున్నంత మాత్రన ఆకలేస్తే పులి ఆకులు అలమలు తిని మేకయి పోదుగా.. అలానే ఇలాంటి మీడియాలు తాము కొమ్ము కాసే నేతలో..లేక రాజకీయ పార్టీలకో ఇబ్బంది ఏర్పడినప్పుడు తమ రంగును బయటపెట్టుకుంటూనే ఉంటాయి.బరితెగించి నగ్న నృత్యాలు చేస్తూనే ఉంటాయి.అందుకే ఇప్పుడు వీటికి కాలం చెల్లింది.జనం ఈ రకం మీడియాలను ఇప్పుడు నమ్మడం లేదు.ఈ పరిస్థితుల్లో వివిధ రాజకీయ పార్టీలు వివిధ రకాల మీడియాలకు ప్రతీ నెలా డబ్బులు చెల్లించి తమ భజన చేయించుకుంటున్నాయి.ఒక ఇష్యూ మీద ఇలాంటి మీడియాలకు ఆయా రాజకీయ పార్టీలు జనం మీద మీ రాతలు..మీ ప్రసారాలతో దాడి చేయండంటూ ఆదేశిస్తాయి.దీంతో ఒక సమస్య మీద ఒకటే రకం ప్రసారాలు..అబద్ధాన్ని నిజం అనుకునేలా..నిజాన్ని అబద్ధం అనుకునేలా వీరి గోల ఉంటుంది.ఇప్పుడు ఇలాంటి మీడియాలను కూడా జనం నమ్మడం లేదు.ఈ రకం మీడియాలు ఎవరికోసం పనిచేస్తున్నాయో తేలిగ్గా గుర్తుపట్టగలుగుతున్నారు.ఈ పరిస్థితుల్లో ఇప్పుడు ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా పూర్తిగా అబద్ధానికి, నిజానికి మధ్య కొట్టుమిట్టాడుతోంది. మరి ఇలాంటి పరిస్థితుల్లో జనాన్ని నమ్మించేది ఎట్లా? ఏ రకం ఎత్తుగడ వేయాలి? అనే ఆలోచనలో రాజకీయ పార్టీలు ఉన్నాయి.మరో రెండేళ్లలో తెలంగాణలో ఎన్నికల సమరం ఉంటుంది. మరి ఈ రెండేళ్లలో తాము అనుకున్న చీకటి జర్నలిజంతో జనాన్ని ఎలా నమ్మించాలి? అనే విషయంలో వివిధ రాజకీయ పార్టీలు మథనపడుతున్నట్లుగా తెలుస్తోంది.ఇప్పటికో అధికార,ప్రతిపక్షాలు మీడియాలను,సోషల్ మీడియాలను,యూట్యూబ్ ఛానెళ్లను కొనుగోలు చేసి జనం మీద అభిప్రాయాలను రుద్దేస్తున్నాయి.జనం మదిలో తమకు అనుకూలంగా నిజమో..అబద్ధమో కలగలిపి నింపే ఎత్తుగడలో ఉన్నాయి.అయితే ఈ రకం ఎత్తుగడలు..వ్యూహాలు పనిచేస్తాయో లేదోననో ఆందోళన రాజకీయ పార్టీల్లో నెలకొంది. అందుకే తెలంగాణలో మరో కొత్త రకం మీడియాలు వివిధ రంగులు పూసుకుని జనంలోకి రావడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నాయనే గుసగుసలు విన్పిస్తున్నాయి.తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పోటీ చేసి అధికారాన్ని అందుకోవాలని తహతహలాడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే తెలంగాణలో అధికారాన్ని పరోక్షంగా తమ గుప్పిట్లో ఉంచుకున్నారనే విమర్శలు ఉన్నాయి.ఇందులో నిజానిజాల సంగతి ఎలా ఉన్నా..వచ్చే ఎన్నికల్లో మాత్రం తెలంగాణలో తన పట్టును నిలుపుకోవాలని చంద్రబాబు వ్యూహాలు పన్నుతున్నారనే ప్రచారం ఉంది.ఏపీలో మాదిరిగా బీజేపీ,జనసేన,తెలుగుదేశంతోపాటు తెలంగాణలో కొత్తగా పుట్టుకొచ్చిన పార్టీల కూటమితో బరిలో ఉండేందుకు కొన్ని ప్రణాళికలు ఉన్నాయనే సంకేతాలు ఉన్నాయి.అయితే తెలంగాణలో తెలుగుదేశం అడుగుపెడితే మళ్లీ ప్రాంతీయ భావన పెంపొంది బీఆర్ఎస్‌కు మేలు చేకూరుస్తుందనే భయం కూడా ఉంది. అయితే తెలంగాణ గడ్డ మీద కేసీఆర్ అనే మొలకను మొలవనీయను అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పదేపదే బహిరంగ సభల్లో సవాల్ విసరడం వెనక కూడా బలమైన కారణమే ఉన్నదని అంటున్నారు.ప్రభుత్వ వ్యతిరేకత బలంగా ఉంటే ప్రత్యామ్నాయంగా ఉన్న బీఆర్ఎస్‌దే అధికారం.మరి ప్రభుత్వ వ్యతిరేకత ఉండి కాంగ్రెస్ కనుక రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయే పరిస్థితి ఉంటే..బీఆర్ఎస్‌కు అధికారం దక్కకుండా చేయడం అనేదే ఎలా? అనే ప్రశ్నలో నుంచి పుట్టిందే తెలంగాణలో తెలుగుదేశం కూటమి అని అనేవారున్నారు.మరి ఈ ప్రశ్నకు రేవంత్ జవాబు పుట్టించారో లేక తెలంగాణాలో తన పెత్తనం కోసం పాగా వేయడానికి చంద్రబాబు ప్రణాళిక తయారు చేసుకున్నారో తెలియదు కానీ ఇందు కోసం మాత్రం అడుగులు పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గత కొద్దిరోజుల క్రితం ఓ ప్రధాన మీడియా యాజమాన్యంలో మార్పులు జరిగినట్లుగా ప్రచారం ఉంది.ఏపీ మంత్రి నారాలోకేశ్‌కు అత్యంత సన్నిహితుడిని ఈ మీడియా యాజమన్యాంలో చొప్పించిన మార్పు జరిగిందనే ప్రచారం జోరుగా ఉంది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బరిలో ఉండటానికి ముందుగా అబద్ధాన్ని నిజంగా..నిజాన్ని అబద్ధంగా చూపించడానికి మీడియా బలం కావాలి.మీడియా బలంతో ఇన్నేండ్లుగా అధికారాన్ని చెలాయిస్తున్న నేత ఎవరైనా ఉన్నారంటే అది ఏపీ సీఎం చంద్రబాబు మాత్రమే.మీడియా బలం..బలహీనత బాగా తెలిసిన చంద్రబాబు తన ప్రణాళిక అమలు కోసం ముందుగా తెలంగాణ మీడియాలో తన బలాన్ని పెంచుకునే ఎత్తుగడ వేస్తున్నట్లుగా అనుకోవచ్చు. అదేవిధంగా తెలంగాణలో దమ్మున్న పత్రికగా గొప్పలు చెప్పుకునే ఓ ప్రధాన మీడియాని తెలంగాణ వ్యతిరేక మీడియాగానే జనం నమ్ముతున్నారు. ఈ మీడియా తెలుగుదేశంకి వంతపాడే మీడియా అని తన రంగును తనే బయటపెట్టుకుంటూ వస్తోంది. మరి ఇలాంటి మీడియాలో వచ్చే కథనాలు తెలంగాణలో తెలుగుదేశం కూటమి పోటీ చేస్తే ఉపయోగపడకపోగా వ్యతిరేకంగా మారే ప్రమాదం ఉంది.ఈ మీడియాపైన ఇప్పటికే ఆంధ్రా భజన మీడియా అనే ముద్ర అటు రాజకీయ నేతలు ఇటు ప్రజల్లో ఉంది. అందుకే ఈ మీడియా మరో కొత్త రకం ఎత్తు వేసినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.తాము నిజం రాసినా అది అబద్ధం అనుకునేంతగా తమ రాతలతో జనాభిప్రాయం ఉన్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో జనాన్ని నమ్మించేదెట్లా? అని తెలంగాణ ముసుగు వేసుకుని మరో మీడియాని తీసుకువస్తోందని జర్నలిస్ట్ సర్కిల్లో ప్రచారం జరుగుతోంది.తమకి అత్యంత దగ్గర బంధువుతో ఇంకో పేరుతో తెలంగాణ ముసుగుతో ఓ పత్రికను అతి త్వరలో జనం మీద రుద్దబోతోంది.అసలు మొదట పత్రిక ఏర్పాటుకే వందల కోట్ల రూపాయల పెట్టుబడులు ఎక్కడి నుంచి వచ్చాయి? ఈ మీడియాలో పెట్టుబడులు పెట్టినవారు ఎవరు? ఓ మామూలు విలేకరి వందల కోట్ల మీడియా సామ్రాజ్యాన్ని ఎలా ఏర్పాటు చేయగలిగారు? నష్టాల్లో ఉండే మీడియాలకు ఈ మీడియాకు మాత్రమే లాభాలు ఎలా వచ్చాయి? అనే ప్రశ్నలకు సమాధానామే లేదు. మరి అలాంటి సందర్భంలో మరో ప్రింట్ పత్రికను ఎలా తీసుకొస్తున్నారు? పెట్టుబడులు ఎక్కడివి?

**మీడియా బలం..బలహీనత బాగా తెలి సిన చంద్రబాబు తన ప్రణాళిక అమలు కోసం ముందుగా తెలంగాణ మీడియాలో తన బలాన్ని పెంచుకునే ఎత్తుగడ వేస్తున్నట్లుగా అనుకోవచ్చు. అదేవిధంగా తెలంగాణలో దమ్మున్న పత్రికగా గొప్పలు చెప్పుకునే ఓ ప్రధాన మీడియాని తెలం గాణ వ్యతిరేక మీడియాగానే జనం నమ్ముతున్నారు. ఈ మీడియా తెలుగుదేశంకి వంతపాడే మీడియా అని తన రంగును తనే బయటపెట్టుకుంటూ వస్తోంది. మరి ఇలాంటి మీడియాలో వచ్చే కథనాలు తెలంగాణలో తెలుగుదేశం కూటమి పోటీ చేస్తే ఉపయోగపడకపోగా వ్యతిరేకంగా మారే ప్రమాదం ఉంది.ఈ మీడియాపైన ఇప్పటికే ఆంధ్రా భజన మీడియా అనే ముద్ర అటు రాజ కీయ నేతలు ఇటు ప్రజల్లో ఉంది. అందుకే ఈ మీడియా మరో కొత్త రకం ఎత్తు వేసినట్లుగా అను మానాలు వ్యక్తమవుతున్నాయి. తాము నిజం రాసినా అది అబద్ధం అనుకునేంతగా తమ రాతల తో జనాభిప్రాయం ఉన్న నేపథ్యంలో ఎన్నికల సమయంలో జనాన్ని నమ్మించేదెట్లా? అని తెలం గాణ ముసుగు వేసుకుని మరో మీడియాని తీసుకు వస్తోందని జర్నలిస్ట్ సర్కిల్లో ప్రచారం జరుగు తోంది.తమకి అత్యంత దగ్గర బంధువుతో ఇంకో పేరుతో తెలంగాణ ముసుగుతో ఓ పత్రికను అతి త్వరలో జనం మీద రుద్దబోతోంది.**

దీని వెనక ఉన్నది ఎవరు? అనే ప్రశ్నలు వస్తున్నాయి.కేవలం వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో తెలుగుదేశం కూటమికి ఇప్పటినుంచే దారులు వేసే పనిలో భాగంగానే ఇలాంటి మీడియాల పుట్టుక అనే అనుమానాలు పలువురి నుంచి వ్యక్తమవుతున్నాయి.అయితే ఎన్ని కొత్త పత్రికలు వచ్చినా స్వాగతించాల్సిందే.ఇప్పుడు రాబోతున్న కొత్త పత్రికకు కూడా అభినందనలే. కొత్త పత్రికలు వస్తే తెలంగాణలో కొందరు జర్నలిస్టులకైనా ఉపాధి దొరుకుతుంది కదా?.కొత్తగా రాబోతున్న పత్రికను జనం నమ్మాలంటే నిఖార్సయిన తెలంగాణ వాది ఆ పత్రిక ముందు ముఖంగా ఉండాలి. అందుకే ఓ ప్రముఖ తెలంగాణ వాదిని,సీనియర్ పాత్రికేయుడిని ఆ పత్రిక ప్రధాన బాధ్యతల్లో నియమించుకున్నారనే ప్రచారం ఉంది.అయితే యాజమాన్యం ఎత్తుగడలు,వ్యూహాలు,తెరవెనక మంత్రాంగాలు పత్రిక సంపాదకులకు అవసరం లేదు. ఎందుకంటే యాజమాన్య నిర్ణయాల్లో పత్రిక సంపాదకులది కేవలం నామ మాత్రపు పాత్రే. కేవలం సంపాదక పేజీ బాధ్యతల నిర్వహణతో పాటు మరికొన్ని నిర్ణయాల్లో మాత్రమే సంపాదకులు జోక్యం చేసుకుంటూ ఉంటారు.కావున ఇప్పుడు తన పేరు,తన ముద్రను ఉపయోగించుకుని తెలంగాణలో పాగా వేసిన తర్వాత తీరా ఎన్నికల సమయంలో తమ రహస్య అజెండా తెరమీదకి తెచ్చినా ఈ సంపాదకులు చేసేది ఏమీ ఉండదు.తెలంగాణ కోసం తాము ఎంత కొట్లాడోమో..తాము వీరులం..శూరులం అంటూ ఎన్ని ప్రసంగాలు చేసినా..సంపాదకీయ పేజీలో తెలంగాణ ఔన్నత్యాన్ని పేజీలు... పేజీలు రాసినా నిరుపయోగమే.గతంలో ఇప్పుడు రాబోతున్న 'బీ' పత్రిక పుట్టుకకు కారణమైన 'ఏ' పత్రికలో కూడా ఎందరో సీనియర్ తెలంగాణ పాత్రికేయులు పనిచేశారు.సంపాదకులుగా పనిచేశారు.అయినా వారు తమకు అవకాశం ఉన్నన్నాళ్లూ ఉద్యోగాలు చేసుకున్నారు.వేతనాలు అందుకున్నారు.తెలంగాణ యాస,భాష,తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకంగా యాజమాన్యం పనిచేసినా ఏనాడు నోరు విప్పలేదు. ఇప్పుడు కొత్తగా వచ్చే పత్రికలో కూడా అంతే. మొదట్లో అహో..తెలంగాణ..ఒహో మన భాష..మన యాస అంటూ నమ్మిస్తారు.తీరా ఎన్నికల సమయాన గెలుపు బాబుదే..జనం చంద్రబాబు నాయకత్వాన్నే కోరుకుంటున్నారు.. అంటూ కథనాలు రావడం సహజమే.అయితే జనాల అభిప్రాయాలను మీడియాలు ఎన్నటికీ మార్చలేవు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటే జనాల మద్దతు ఖచ్చితంగా ఉంటుంది.అంతే తప్ప ఎన్ని మీడియాలు భజన చేసినా ప్రజలు ఎవరికి ఓటు వేయాలో వారికి మాత్రమే వేస్తారు.ఇప్పుడు మనం చెప్పుకున్న అగ్రశ్రేణి మీడియాలకు ప్రతీ మండలంలో ఒక విలేకరి ఉంటారు.టీవీలకు మరో విలేకరి ఉంటారు.జిల్లా ప్రతినిధులు ఉంటారు.ఆయా జిల్లాల్లో జనం అభిప్రాయం ఎలా ఉంది? ఎవరు గెలవబోతున్నారంటూ ఒక సర్వే చేయలేరా?. ఎక్కడో ఢిల్లీలో ఉండే మీడియాలు..ఎన్నికల సర్వే నిర్వాహకలు సర్వేలు చేయగా లేంది? ఇంత నెట్‌వర్క్ ఉన్న తెలుగు మీడియాలు సర్వేలు ఎందుకు చేయవు అనే ప్రశ్న ఉంది.అయితే ఈ మీడియాలు సర్వేలు చేస్తాయి? జనాల అభిప్రాయం ఎలా ఉంది? ఓటు ఎవరికి వేశారు? అనే విషయాల మీద తమ ప్రతినిధులతో వివారాలు తెప్పించుకుని ఎవరు గెలవబోతున్నారనే అంచనాకు వస్తారు? అయితే తమ విలేకర్లు ఇచ్చే అంచనాలను,నివేదికలను ఈ పత్రికల యాజమాన్యాలు ప్రచురించలేవు.ఎందుకంటే తాము భజన చేసే పార్టీలు,నేతలకు వ్యతిరేకంగా జనాల అభిప్రాయం ఉంటే వాటిని అవి యథాతథంగా ఎలా ప్రచురించగలవు.అందుకే తమకేదీ తెలియదన్నట్లు..జనం తమ భజన పార్టీనే కోరుకుంటున్నారని తప్పుడు కథనాలు,దొంగదారి రాతలు రాస్తుంటాయి.గతంలో తాము కోరుకునే పార్టీదే గెలుపంటూ తాటికాయంత అక్షరాలతో సర్వేలంటూ ప్రచురించి తీరా ఫలితాలు వేరేగా ఉంటే తెల్లమొఖాలు వేసిన సందర్భాలున్నాయి. వాస్తవానికి తెలుగునాట మీడియాలు నిష్పక్షపాతంగా ఉంటే ఎంతో నెట్‌వర్క్ ఉందని గొప్పలు చెప్పుకుంటూ జనాల నాడి ఎందుకు పసిగట్టలేకపోతున్నాయనే ప్రశ్న ఉంది.అయితే తమ పుట్టుక నుంచి ఎదిగేవరకు అంతా పెట్టుబడులకు,కట్టుకథనాలకు పుట్టిన విషపుత్రికలే కావున జనం నాడిని నిజాయితీగా పసిగట్టే ప్రయత్నం చేయవు. ఒకవేళ జనం నాడి తెలిసిపోయినా ఆ విషయాన్ని యథాతథంగా ప్రచురించలేవు.అయితే జనాల అభిప్రాయాన్ని మార్చే తప్పుడు రాతలు..కట్టుకథనాలు రాయడానికి ఈ రకం మీడియాలు ఉపయోగపడతాయనే ముందు చూపుతో ఇప్పటి నుంచే తెలంగాణలో కొన్ని రకాల మీడియాల ఏర్పాటుకు రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. అయితే గత ఎన్నికల్లో సరియైన మీడియా వ్యవస్థ లేక కారు పార్టీ పల్టీ కొట్టిందనే అభిప్రాయంతో బీఆర్ఎస్ పార్టీ కూడా ఇప్పుడు చిక్కిన కాడికి వివిధ రకాల మీడియాలను గుప్పిట్లో ఉంచుకుంటోందని అంటున్నారు.తమ పార్టీ మీడియాను ఎలాగూ జనం నమ్మరు..కనీసం కార్యకర్తలు కూడా ఆ పత్రికని చదవరు.. టీవీ ప్రసారాలను చూడరు అనే పచ్చి నిజాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ అధిష్టానం అధికార పార్టీకి దీటుగా వివిధ రకాల మీడియాలను నమ్ముకున్నట్లుగా తెలుస్తోంది.అదేవిధంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్నాళ్లూ వివిధ పదవులు చేపట్టి లబ్ధిపొందిన మేధావుల ఆధ్వర్యంలో మరో రకం మీడియాల వేదికలు కూడా రాబోతున్నాయని అంటున్నారు. అధికారం ఉన్నన్నాళ్లూ పదవులు అనుభవించి జనాలకు,జర్నలస్టులకు చేసింది ఏమీ లేదు.ఇప్పుడు మళ్లీ అధికార కాంక్షతో వివిధ రకాల పేర్లతో తెరమీద ఉండే మేధావులకు ఇక కొదవేమీ ఉండదు.ఎన్నికలు దగ్గరపడేకొద్దీ కొత్త రకం వ్యవస్థలు..కొత్త నినాదాలు..కొత్త కొత్త మేధావులు పుట్టుకు రావడం సహజమే. అదృష్టవంతులకు అందలం దక్కుతుంది.ఎన్ని విన్యాసాలు చేసినా నిరాశే ఎదురయ్యేవారు ఉంటారు. ఇలాంటివారందరూ ఉన్న గోడ దూకి ఇంకో రాగం అందుకోవడం సహజమే.మొత్తం మీద వచ్చే రెండేళ్ల ఎన్నికలకు తెలంగాణలో ఇప్పటి నుంచే ఎత్తుగడలు మొదలవడం గమనార్హం.అయితే తెలంగాణలో తెలుగుదేశం కూటమి అనేది బీజేపీ అనుమతి ఉంటేనే కుదురుతుంది.లేదంటే ఆ సాహసం చంద్రబాబు నాయుడు చేయరు.అయితే తెలంగాణలో అధికారం సంగతి తర్వాత కేంద్రంలో అధికారాన్ని నిలుపుకునే పనిలో కమల నాథులు ఉన్నారు.కావున కాంగ్రెస్ వ్యతిరేకత పెరిగితే బీఆర్ఎస్‌కు లాభం.బీఆర్ఎస్ లాభపడితే కేంద్రంలో తమకేమి ఉపయోగం అనే కోణంలో ఆలోచిస్తుంది.అందుకే తెలంగాణలో చంద్రబాబును తీసుకొచ్చి తమ పక్కన పెట్టుకుంటే వచ్చే లాభం కన్నా ఒక్కసారి తెలంగాణ సెంటిమెంట్ రగిలిందంటే మొత్తానికే మోసం అన్నది బీజేపీ పెద్దలకు తెలియంది కాదు. తెలంగాణలో బరిలో ఉండటానికి జనసేన తహతహలాడుతోంది. మరోపక్క బాబు అస్థాన మీడియా అధిపతి తన మీడియాలోనే తన బంధువుకు సరియైన ఉద్యోగం ఇవ్వకుండా ఇంకో మీడియాని ఎందుకు ఏర్పాటు చేయిస్తున్నారన్నది అనుమానంగా ఉంది. తెలంగాణ గడ్డ మీద కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలవనీయను అని రేవంత్ చేస్తున్న శపథాలకు, చంద్రబాబు ఆస్థాన మీడియా తెలంగాణ ముసుగేసుకుని 'బీ' మీడియాగా రావడానికి,ఓ టీవీ యాజమాన్యంలో నారాలోకేశ్ మిత్రుడు పాగా వేయడానికి ఏదైనా లింకు ఉందా? అనేది ఆసక్తిగా మారింది.అయితే ఏది జరిగినా..జరగకపోయినా అంతా హస్తిన నాటకమే.ఈ నాటకంలో తెలుగనాట రాజకీయ పాత్రధారులే కానీ సూత్రధారులెవరూ లేరు.ఏది ఏమైనప్పటికీ కొత్త మీడియాలు,కొత్త రాజకీయ పార్టీలు ఏ రకం ముసుగులేసుకుని వచ్చినా అలా రావడానికి వారికి పూర్తి స్వేచ్ఛ ఉంది.కాదనే హక్కు ఎవరికీ ఉండకపోవచ్చు.ఎందుకంటే ఇది ప్రజాస్వామ్య దేశం కాబట్టి.

..........................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110,8074124190**

# కార్యకర్తలకు పెద్దన్నగా మాజీ ఎమ్మెల్యే చల్లా



నాగయ్యపల్లెలో పరామర్శ, పెద్దాపూర్ లో నివాళి

వాస్తవం : ఆత్మకూర్

కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.మంగళవారం ఆత్మకూరు మండలం నాగయ్యపల్లి, పెద్దాపూర్ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన మాజీ వార్డు సభ్యులు అప్పని రాజీరు, బింగి రాజయ్య, చాపర్తి సమ్మయ్య కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెస్ కార్యాలయంలో బోరు ఉన్నా

## కరెంటు మోటార్‌కు దిక్కులేదు

### మిషన్ భగీరథ త్రాగునీరే దిక్కు

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని సెస్ కార్యాలయం ఆవరణలో బోరు ఉన్నా.. కరెంటు మోటార్ కు దిక్కులేని పరిస్థితి నెలకొంది.మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన సెస్ కార్యాలయం తోపాటు ప్రహరీ గోడ, గేట్ బిగించారు. నీటి సౌకర్యం లేనందువల్ల పేరుకే బోర్ వేసిన కరెంటు మోటార్ పెట్టలేకపోయారు.సెస్ కార్యాలయాన్ని గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం సెస్ సేవాసదన్‌గా మార్చించారు.సెస్ సేవాసదన్ ను నూతన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్ పి డి సి ఎల్ లోకి విలీనం చేశారు.వివిధ పనుల కోసం సెస్ సేవాసదన్ కార్యాలయానికి వస్తే నీటి కొరతతో అవస్థల గురవుతున్నారు.కార్యాలయంలో ఒకే ఒక్క మరుగుదొడ్డి ఉండగా మూత్ర విసర్జన, మల విసర్జనకు పోతే బకెట్ తో వెళ్లే పరిస్థితి ఉంది. కార్యాలయానికి తాత్కాలిక అటెండర్ ను నియమించారు.ఆ అటెండర్ కార్యాలయం శుభ్రపరచి చెట్లకు నీరు పోయడంతోపాటు కార్యాలయం అధికారులు, సిబ్బందికి మరుగుదొడ్డి కి బకెట్ తో నీళ్లు పోసే అదనపు పని జరుగుతున్నా జీతం పెంచడం లేదు. కార్యాలయానికి బోరు ఉన్నా.. కరెంటు మోటార్ లేకపోవడంతో





మిషన్ భగీరథ నీరే దిక్కుగా ఉంది. ప్రభుత్వ ఉచిత విద్యుత్, మిగతా విద్యుత్ బిల్లు వసూలు చేస్తున్నా అధికారులు ప్రత్యేక దృష్టి సారించినా కనీసం కార్యాలయం బోర్ కు విద్యుత్ మోటర్ బిగించాలని వినియోగదారులు కోరుతున్నారు.

# వేములవాడ రాజన్న ప్రసాదంగా కోడెల పంపిణీ

భక్తులు పాలు మరవని

చిన్న కోడెలను సమర్పించవద్దు

భక్తులకు అందుబాటులో నిజ కోడె సమర్పించే అవకాశం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రైతులకు జతల కోడెల పంపిణీ

వాస్తవం : వేములవాడ

రైతులకు రాజన్న ప్రసాదంగా కోడెలను పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో కోడెలను సన్న, చిన్నకారు రైతులకు రాజన్న ప్రసాదంగా అందించే కార్యక్రమాన్ని మంగళవారం ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు కోడెలను అందజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ....కోరిన కోరికలు తీర్చే తండ్రిగా భక్తుల విశ్వాసాన్ని పొందిన రాజన్నకు కోడె మొక్కు చెల్లించడం విశిష్టమైన సంప్రదాయమన్నారు.కోడెలను గతంలో స్వచ్ఛంద సంస్థలకు అందించే సమయంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ నేపథ్యంలో నిరుపేదలు, సన్న, చిన్నకారు రైతులకు అందించాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని మరింత పద్ధతిగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు, సన్న, చిన్నకారు రైతులను ఎంపిక చేసి కోడెలను అందిస్తున్నట్లు వివరించారు.కోడెలను సంరక్షించాలి రైతులు రాజన్న ప్రసాదంగా భావించి, తమ బిడ్డలను ఎలా చూసుకుంటారో అలాగే కోడెలను సంరక్షించాలని కోరారు. కోడెల సంరక్షణపై దేవాదాయ, పశుసంవర్ధక శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. కోడెలను అక్రమంగా తరలించడం లేదా ఇతర మార్గాల్లో వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసు



కుంటామని హెచ్చరించారు.పాలు మరవని కోడెలను ఇవ్వకూడదు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తులు పాలు మరువని కోడెలను ఇవ్వకూడదని ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు. చిన్న కోడెలను దూర ప్రాంతాల నుంచి తరలించడం, ఒత్తిడి, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అలాగే జెర్సీ జాతి కోడెలు కూడా ఇవ్వద్దని సూచించారు. ఎదిగిన, ఆరోగ్యంగా ఉన్న దేశీ కోడెలను మాత్రమే సమర్పించాలని సూచించారు.కోడెలకు నాణ్యమైన దాణా, వైద్య సేవలు కోడెలకు ఆరోగ్య సమస్యలు రాకుండా టీకాలు, వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. నాణ్యమైన పోషకాహారం, దాణా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.45 ఎకరాల్లో అధునాతన గోశాల శ్రావణ మాసంలోని ఒక సోమవారం రోజున తొలిసారిగా 13 వేలకుపైగా కోడె మొక్కు టికెట్లు విక్రయమయ్యాయని, స్వామివారికి వివిధ మొక్కుల టికెట్ల ద్వారా రూ.54 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. రాజన్నపై భక్తులకు ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనమన్నారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి వద్ద అధునాతన గోశాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో, అదే తరహాలో వేములవాడలోనూ గోశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వేములవాడ పరిధిలో 45 ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. గోశాల పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు.దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయానికి ప్రత్యేకంగా ఒక వెటర్నరీ వైద్యుడిని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, దీనికి సంబంధించి దేవస్థానం ఈఓ, జిల్లా కలెక్టర్ స్థాయిలో చర్చించి అధికారికంగా ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. త్వరలోనే నియమిస్తామని వివరించారు. అనారోగ్యానికి గురైన కోడెలను దూరంగా ఉంచి అవసరమైన వైద్యం అందించేందుకు ఎకరం స్థలాన్ని వినియోగించనున్నట్లు వివరించారు. భక్తులు ఆలయంలో నిజ కోడెను సమర్పించే అవకాశం ఉందని, ఆలయ అధికారులను సంప్రదించి.. నిర్ణీత రుసుం చెల్లించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.భక్తుల ఆరోగ్యానికి ప్రత్యేక వైద్య శిబిరాలు భక్తుల ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ అధికారులతో చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రత్యేకంగా వైద్య శిబిరాలను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. రూ.250 కోట్లకు పైగా కేటాయింపు భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శనాలు, వసతులు, మొక్కులు చెల్లించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు మొత్తంగా రూ.250 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ భక్తులు సమర్పించిన కోడెలను గోశాలలో సంరక్షిస్తూ, జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు.ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి కోడెల పంపిణీ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా, ప్రెస్ నోట్ జారీ చేసి, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి, భూమి, పశువుల సంరక్షణకు అవసరమైన ఆహారం, నీరు, మేత అందించే సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు.అర్హుల నుంచి స్వీయ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడంతో పాటు వ్యక్తిగతంగా పరిశీలించి కోడెలను అందిస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యంతో లేదా బలహీన స్థితిలో ఉన్న కోడెలను చివరి దశలో గోశాలకు తీసుకురావడం వల్ల వాటిని సంరక్షించడం కష్టమవుతుందని తెలిపారు.అత్యంత దయనీయ స్థితిలో ఉన్న కోడెలను గోశాలలో వదిలివెళ్లకుండా, ముందుగా గోశాల నిర్వాహకులను సంప్రదించి అధికారికంగా అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న కోడెలను పలువురు భక్తులు చివరి దశలో తీసుకొచ్చి వదిలివెళ్తున్న పరిస్థితులు ఇటీవల ఆలయ ఈఓ, పశు సంవర్ధక శాఖ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. భక్తులు ఆలయ అధికారుల సూచన మేరకు కోడెలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేశ్, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, తహసీల్దార్ జయంత్, పలువురు కౌన్సిలర్లు, ఏఓలు, పశు సంవర్ధక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన చరిత్రను

# భావితరాలకు చాటాలి

### అమరవీరుల త్యాగాలు మరువలేనివి
### మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్
### పర్వతగిరి నుంచి కొంకపాక వరకు భారీ బైక్ ర్యాలీ

**వాస్తవం : వర్ధన్నపేట**

తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్వతగిరి మండల కేంద్రం నుంచి కొంకపాక గ్రామం వరకు మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు హార్కవత్ వినోద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పర్వతగిరి మండల కేంద్రం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ కొంకపాక గ్రామానికి చేరుకుంది. అనంతరం గ్రామంలోని అమరవీరుల స్తూపం వద్ద కొండేటి శ్రీధర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగిందన్నారు. నిజాం సైన్యానికి చెందిన రజాకార్లు తెలంగాణ ప్రజలపై అణచివేత, హింసకు పాల్పడ్డారని తెలిపారు నాటి ఉప ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చొరవతో కేంద్ర ప్రభుత్వం 1948 సెప్టెంబరు 13న 'ఆపరేషన్ పోలో' సైనిక చర్యను ప్రారంభించిందన్నారు. ఐదు రోజుల అనంతరం సెప్టెంబరు 17న నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోవడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని వివరించారు రజాకార్ల అణచివేత నుంచి ప్రజలకు విముక్తి లభించిన సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినంగా గుర్తు చేసుకుంటున్నామని శ్రీధర్ పేర్కొన్నారు. విమోచన పోరాట చరిత్రను నేటి యువత, భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ వాహనాల నిర్వహణ పర్యవేక్షణలో

# నిర్లక్ష్యం వద్దు

### సీపీ అంబర్ కిషోర్ ఝా

**వాస్తవం : గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లిఅ మంచిర్యాల జోన్ల పోలీస్ స్టేషన్లకు చెందిన పోలీస్ వాహనాల పనితీరు నిర్వహణను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలో పరిశీలించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ వాహనాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ప్రజలకు అందించే పోలీస్ సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా వాటిని సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు వాహనాల్లోని సమాచార ప్రసార పరికరాల పనితీరును కూడా ఆయన పరిశీలించారు. ప్రతి పోలీస్ వాహనంలో ప్రథమ చికిత్స పెట్టె, అత్యవసర లైట్ తాళ్లు ట్రాఫిక్ కోన్లు నేరస్థల రక్షణ రిబ్బన్లు హెల్మెట్ రాళ్ల దాడి నుంచి రక్షణ కవచం లాఠీ శరీర రక్షణ కవచం ప్రతిఫలించే భద్రతా జాకెట్లు వంటి అత్యవసర మరియు రక్షణ సామగ్రి తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.వాహనాల నిర్వహణలో లోటుపాట్లను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే సరిదిద్దాలని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ప్రతి నెలా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులను ఆదేశించారు.పోలీస్ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని ఎల్లప్పుడూ మంచి స్థితిలో ఉంచాలని డ్రైవర్లకు సూచించారు.పోలీస్ అధికారుల ఆధీనంలోని వాహనాలను సొంత వాహనాల మాదిరిగా జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు నిర్ణీత వ్యవధిలో వాహనాల మరమ్మతులు ఇంజిన్ ఆయిల్ మార్పు,టైర్ల నిర్వహణ తదితర అంశాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.అదేవిధంగా వాహనాల నిర్వహణపై డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వాహనాల పనితీరు భద్రతా ప్రమాణాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై వారికి పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ వాహనాలు అత్యవసర సమయాల్లో ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, వాటి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీపీ స్పష్టం చేశారు.



# వచ్చేది మా ప్రభుత్వమే

### వందరోజుల హామీలను వెయ్యి రోజులైనా నెరవేర్చని కాంగ్రెస్
### నిలదీస్తామనే భయంతో సస్పెన్షన్
### రేవంత్ అవినీతిపై రాహుల్‌గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదు?
### బీజేపీ అధికారంలోకి వచ్చే ప్రసక్తేలేదు
### ఎన్డీటీవీ ఇంటర్వ్యూలో కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :** 'కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పూర్తయింది. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. మళ్లీ ప్రజలంతా వచ్చే రెండేండ్లలో బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని చూస్తున్నారు' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వంద రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలను వెయ్యిరోజులైనా నెరవేర్చకపోవడంతో ప్రధాన ప్రతిపక్షంగా తాము నిలదీస్తామన్న భయంతోనే తమను అసెంబ్లీ సమాశాల నుంచి సర్కార్ సస్పెండ్ చేసిందని విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన జాతీయ మీడియా ఎన్డీటీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై మాట్లాడారు. మీడియా ప్రతినిధి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అభయహస్తం పేరిట 420 హామీలతో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిందని గుర్తుచేశారు. సోనియాగాంధీ, ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీతో వందరోజుల్లో హామీలను పూర్తిచేస్తామని నమ్మబలికారని, వెయ్యి రోజుల తర్వాత అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన హామీల సంగతేంటి? అని తాము నిలదీశామని, చేసిన అభివృద్ధి గురించి ఏమీ లేకపోవడంతో డైవర్షన్ పాలిటిక్స్‌కు దిగారని ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో తాము 1.8 శాతం ఓట్ల తేడాతోనే ఓడిపోయామని, కేవలం 4లక్షల ఓట్లు సాధించడంలో వెనకబడ్డామని, బీఆర్ఎస్ 39 సీట్లు సాధించిందని వివరించారు. రాహుల్‌గాంధీ, ఖర్గే సహా పలు కాంగ్రెస్ నేతలు రాష్ట్రానికి వచ్చి రాష్ట్ర ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అవినీతికి పాల్పడుతున్నారని రాష్ట్ర మంత్రులే ఆరోపిస్తున్నారని తెలిపారు. బాధ్యతగా ఉండాలని సీఎం రేవంత్‌కు చెప్పలేని దయనీయ పరిస్థితిలో రాహుల్‌గాంధీ ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరుగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికలతోపాటు జిల్లా పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పనితనం ఏ పాటిదో తేలిపోతుందని కేటీఆర్ స్పష్టంచేశారు. రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు మోదీ ఇమేజ్‌తోనే గెలిచారని, ఎందుకంటే వారిలో నలుగురు అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మెల్యేలుగా పోటీచేసి బీఆర్ఎస్ చేతిలో ఓడిపోయినవాళ్లేనని గుర్తుచేశారు. బండి సంజయ్, ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి, రఘునందన్‌రావు ఎమ్మెల్యేలుగా ఓడిపోయారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ప్రధాని మోదీ బరిలో ఉంటారో, లేదో? తెలియదని పేర్కొన్నారు. రాష్ట్రంలో మాత్రం బీజేపీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. బీఆర్ఎస్‌లో 60 లక్షల మంది కార్యకర్తలు కుటుంబ సభ్యులుగా ఉన్నారని, కేసీఆర్ తన జీవితమంతా పార్టీకే అంకితం చేశారని తెలిపారు. 14 ఏండ్లు పోరాడి తెలంగాణను సాధించారని, పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉండి అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలిపారని, గెలుపోటములు ఏ పార్టీకైనా సహజమేనని, ఓటమి ఏ ఒక్కరిదీ కాదని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మాత్రం బీఆర్ఎస్‌దే విజయమని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ నగరం అన్ని విధాలా అభివృద్ధి సాధించిందని తెలిపారు. నగరం నలుమూలల ఫ్లై ఓవర్లు, రోడ్లతోపాటు మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో నగరం అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

# విద్యార్థినులకు నేత్ర పరీక్షలు నిర్వహించాలి

**జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్**

**వాస్తవం : సిరిసిల్ల**



పాఠశాలలో విద్యార్థులలో దృష్టిలోపాలను తొలిదశలోనే గుర్తించి,అవసరమైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టిన పాఠశాల విద్యార్థుల నేత్ర పరీక్షల కార్యక్రమం మంగళవారం సిరిసిల్లలోని తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్ సందర్శించి,విద్యార్థినులకు నిర్వహిస్తున్న నేత్ర పరీక్షలను పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్ వివరిస్తూ..విద్యార్థుల కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. దృష్టి లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి,అవసరమైన వారికి తదుపరి వైద్య పరీక్షలు, చికిత్స,కళ్లద్దాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులు కంటి ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, పాఠశాల స్థాయిలోనే నేత్ర సంబంధిత సమస్యలను గుర్తించడం ద్వారా భవిష్యత్తులో తీవ్రమైన దృష్టి సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నియంత్రణ అధికారి డాక్టర్ నయీమ్ జహా,ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి డాక్టర్ గౌస్ బాషా,డాక్టర్ ప్రమోద,పాఠశాల ప్రిన్సిపాల్ వురూసా ఫాతిమా,ఆప్టోమెట్రిస్ట్ రాజేందర్ తోపాటు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బైరాన్‌పల్లి మహిళల పోరాటం స్ఫూర్తిదాయకం

**ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**

**వాస్తవం : మద్దూరు**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బైరాన్‌పల్లి మహిళలు సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వీరవనితలను స్మరించుకుంటూ ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన స్ఫూర్తి యాత్ర మంగళవారం పాలకుర్తిలో ప్రారంభమై కడవెండి మీదుగా వీర బైరాన్‌పల్లికి చేరుకుంది.ఈ సందర్భంగా బైరాన్ పల్లి బురుజు వద్ద అమరవీరులకు ఐద్వా నాయకులు నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. 1946–51 మధ్య తెలంగాణ ప్రాంతంలో సాగిన రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతోమంది మహిళలు వీరవనితలుగా పోరాడి అమరులయ్యారని గుర్తుచేశారు. బైరాన్‌పల్లి బురుజు వద్ద మహిళలపై నాటి రజాకారులు, భూస్వాములు దారుణాలకు పాల్పడిన ఘటనలను ఆమె ప్రస్తావించారు.నిజాం రజాకారులు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా మహిళలు ఇంటికే పరిమితం కాకుండా చాకలి ఐలమ్మ వంటి వీరవనితల స్ఫూర్తితో ఉద్యమంలోకి వచ్చారని తెలిపారు. బైరాన్‌పల్లి గడ్డ మహిళల తెగువకు, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆనాటి మహిళలు సాగించిన పోరాటాల ఫలితాలు నేటి సమాజంలోని మహిళలకు స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు.వీరవనితల ఆశయాలను కొనసాగించేందుకు ఐద్వా ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని మల్లు లక్ష్మి తెలిపారు. మహిళల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం మరింత ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ స్ఫూర్తి యాత్రలో ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణజ్యోతి, ఉపాధ్యక్షురాలు ఆశాలత, బుగ్గవీటి సరళ, బండి పద్మ, మేరుకు రమణ, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన, కార్యదర్శి అత్తిని శారద, సహాయ కార్యదర్శి జాలిగాకు శిరీష,ఇపకాయల శోభ,నాయకురాళ్లు విఘ్నేశ్వరి,చంద్రకళ,శోభ తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో**

# ప్రజల సమస్యలపై పోరాడుదాం

**నిరంకుశత్వం, దోపిడీకి వ్యతిరేకంగా సాగిన వీర తెలంగాణ పోరాటాన్ని స్మరించుకుందాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి**

**వాస్తవం : వేములవాడ**



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా మంగళవారం వేములవాడ నుండి బోయినపల్లి మండలం మానువాడలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు జోగినిపల్లి ఆనందరావు, చందుర్తి మండలం బండపల్లిలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు గడ్డం తిరుపతి రెడ్డి గారి స్తూపలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ..నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా తెలంగాణ పల్లెల్లో ప్రజలు తిరుగుబాటు చేసిన చారిత్రాత్మక పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని పేర్కొన్నారు.భూమి కోసం,భుక్తి కోసం, వెట్టి విముక్తి కోసం వేలాది మంది రైతులు,వ్యవసాయ కూలీలు,మహిళలు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహత్తర ప్రజా ఉద్యమని అన్నారు.ఆ పోరాటంలో అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వారు కలలు కన్న దోపిడీ లేని సమాజం,సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య హక్కుల సాధన కోసం నేటి తరాన్ని చైతన్యపరచడం సిపిఎం లక్ష్యమని తెలిపారు.నేడు కూడా రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువత అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మనకు నేర్పిన పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తిప్పికొట్టి, నిజమైన చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. యువత, విద్యార్థులు, రైతులు, కార్మికులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో సెప్టెంబర్ 17న జరిగే జిల్లా కేంద్రంలో సభను పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పోరాట స్ఫూర్తిని చాటుదాం ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం! తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజి విమల,జిల్లా కమిటీ సభ్యులు గురిజాల శ్రీధర్,మల్లారపు ప్రశాంత్, నాయకులు రామంచా అశోక్,పరశురాములు,కదారి శివ,ఉదయ్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులపై**

# 17న సమీక్ష సమావేశం

**వాస్తవం : మద్దూరు**



మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ పనులపై ఈ నెల 17న సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మద్దూరు మండల ప్రజాపరిషత్ అధికారులు తెలిపారు.గురువారం ఉదయం 10.30 గంటలకు మద్దూరు మండ ల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ సమావేశం జరగనుంది.మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి,గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు,మౌలిక వసతుల పనులపై సమావేశంలో సమీక్షించనున్నారు.సంబంధిత అధికా రులు,ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరై తమ పరిధిలోని పనుల వివరాలను అందించాలని అధికారులు సూచించారు.సమావేశానికి హాజరయ్యే అధికారులు తమ శాఖలకు సం బంధించిన పూర్తి సమాచారాన్ని వెంట తీసుకురావాలని, స మావేశాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని ఎం పీడీవో, మండల ప్రజాపరిషత్ అధికారులు కోరారు.

# యువకుడు ఆత్మహత్య

**వాస్తవం : వేములవాడ**



వేములవాడ మండలం మర్రిపల్లి గ్రామంలో గొర్రె అవినాష్ (20) అనే యువకుడు గృహంలో ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. అవినాష్ మద్యానికి బానిసుడిగా మారి అతి గా మద్యం తాగి ఇంట్లో అందరు నిద్రలో ఉండగా ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం తెల్లారేసరికి అవినాష్ మృతి చెంది దర్శించాడు. అందిన సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు వేములవాడ రూరల్ ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. అవినాష్ మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం అనంతరం వేములవాడ ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.మృతుడికి కుటుంబీకులు, బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు. ఏకైక కుమారుడు అవినాష్ మృతి చెందడంతో తండ్రి శంకర్ చితికి నిప్పు పెట్టడంతో గ్రామస్తులు కన్నీరు పెట్టారు.

# బస్తీ ఎన్నికలు జరిపించండి

**కమలానగర్ బస్తీ వాసుల విన్నపం**



**వాస్తవం : జూబ్లీహిల్స్**

సాధారణంగా బస్తీ బాగుపడాలంటే బస్తీకి సంబంధించిన ఎన్నికలు సజావుగా జరిగి బస్తీ నాయకుడిని ఎన్నుకుంటే నూతనంగా ఏర్పడిన టీం తో బాగుపడే అవకాశం ఉంది. సాధారణంగా మూడు సంవత్సరాలకు ఒకసారి బస్తీ ఎన్నికలు జరగాలి.3 సంవత్సరాలు కాదు, 9 సంవత్సరాలు కాదు ఏకంగా 14 సంవత్సరాల వరకు బస్తీ ఎన్నికలు జరగలేదంటే ఆ బస్తీ అభివృద్ధి ఎలా జరుగుతుంది. వివరాల్లోకెళ్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కమలానగర్ బస్తీ ఎన్నికలు జరపాలని బస్తీ వాసులు సమావేశమయ్యారు.గత 14 సంవత్సరాలుగా బస్తీ అధ్యక్ష ఎన్నికలు జరగకపోవడంతో సమస్యలు ప్రభుత్వం దృష్టికి,ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి బస్తీ ఎన్నికలు జరగాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు జరగకపోవడం వలన బస్తీ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.ఈ విషయమై జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి .నవీన్ యాదవ్ ను కలిసి బస్తీ అధ్యక్ష ఎన్నికలు జరిపించాలని వినతిపత్రం అందించారు.ఈ సమావేశంలో కమలానగర్ బస్తీ వాసులు యాదయ్య, అమర్, దుర్గాప్రసాద్, నరసింహులు, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా కోల్వాయి గేటు

**ఇర్విన్-చారకొండ రహదారిపై తరచూ ప్రమాదాలు**

**గిరి కొత్తపెల్లి గేటు నుండి దుగ్యాల గేటు వరకు**

**హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి**

**వాస్తవం : మాడుగుల**

ఇర్విన్ నుంచి చారకొండ వెళ్లే ప్రధాన రహదారిపై కోల్వాయి గేటు సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించ దం లేదని వాహనదారులు,స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు.తాజాగా కోల్వాయి గేటు వద్ద ద్విచక్ర వాహనం ప్ర మాదానికి గురైన ఘటనతో మరోసారి ఈ ప్రాంతంలో భద్ర తా చర్యలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వారం రోజుల క్రితం గోరా ఆక్సిడెంట్ గురై ఒక యువకుడు మరణించిన సంగతి తెలిసిందే అంతకు ముందు వారం రోజుల క్రితం మరొక యాక్సిడెంట్ అయిందని స్థానికులు చెబుతున్నారు.అది మరు వక ముందే మంగళవారం కోల్వాయి గేటు సమీపంలో చార గొండ నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న తలకొండపల్లి మండలానికి చెందిన గట్టుప్పలపల్లి గ్రామా వ్యక్తి కోల్వాయి తండ నుండి వస్తున్న ఒక వ్యక్తి వాహనానికి బలంగా ఢీకొన దంతో ఢీ కొట్టిన వాహనదారుడికి తీవ్ర గాయాలయి అంబు లెన్స్‌లో కల్వకుర్తి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ప్ర ధాన రహదారి కావడంతో నిత్యం భారీగా వాహనాల రాకపో కలు సాగుతుంటాయి.రహదారి పరిస్థితులు,వాహనాల వేగం తదితర కారణాలతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు.ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ హడా వుడి చేయడం తప్ప శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసు కోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రమాదాలు జరు గుతున్నా.మేల్కొనని యంత్రాంగంకోల్వాయి గేటు సమీపంలో





తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలకు కారణాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి,అవసర మైన హెచ్చరిక బోర్డులు,రహదారి భద్రతా చర్యలు,వేగ ని యంత్రణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నా రు.ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా.. ప్ర మాదం జరగకముందే అధికారులు అప్రమత్తం కావాలని కొత్తపల్లి గేటు సమీపం నుండి దుగ్యాల గేట్ వరకు హెచ్చరి క బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నా రు. కోల్వాయి గేటు వద్ద వరుస ప్రమాదాలకు ఎప్పుడు అడ్డుకట్ట పడుతుందో, మరో ప్రాణం బలికాకముందే అధికా రులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

# సమస్యకు సత్వరమే స్పందించిన ఉపసర్పంచ్ అనంతరావు

**వాస్తవం : కాసిపేట**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని రేగులగూడ గ్రా మంలో ఉన్నటువంటి ఆశ్రమ ఉన్నత పాఠశాల ముందు డ్రైనే జీ కాలువల మరమత్తుల పనులు జరుగుతుండగా డ్రైనేజీ కాలువలకు దగ్గరలో ఉన్న మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ జాయింట్ తెగిపోవడంతో నీరు డ్రైనేజీ కాలువలో నిండి మర మ్మత్తుల పనులకు ఆటంకాన్ని కలిగించింది. ఈ విషయాన్ని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైతం శ్రీనివాస్ వెం టనే ఉప సర్పంచ్ కొడప అనంతరావుకి తెలియజేయగా అ నంతరావు వెంటనే మిషన్ భగీరథ ఏఈ ఉదయ్ కుమార్ కి విషయాన్ని తెలియజేసి మిషన్ భగీరథ మెయిన్ పైపులైన్ని సరి చేయించారు.తదనంతరం యధావిధిగా డ్రైనేజీ కాలువల మరమ్మతుల పనులు పూర్తి చేయడం జరిగింది. సమస్య అని



తెలియగానే సత్వరమే స్పందించి పనులు ఆగకుండా దగ్గరుం డి పనులు పూర్తి చేయించినటువంటి ఉప సర్పంచ్ కొడప అనంతరావు పట్ల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మాడుగుల మండలానికి 126 సబ్సిడీ స్ప్రిన్క్లర్స్ యూనిట్ల పంపిణీ



**వాస్తవం : మాడుగుల**

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో స్థాని క శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి రైతులకు స్ప్రిం క్లర్ యూనిట్ లని పంపిణీ చేశారు మాడుగుల మండలానికి 126 సబ్సిడీ స్ప్రిన్క్లర్స్ రైతులకు సాంక్షన్ వచ్చాయి.ఇట్టి కా ర్యక్రమానికి ముఖ్యఅతిథులుగా.స్థానిక శాసనసభ్యులు.కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్ అలాగే ట్రిబ్యునల్ పంచాయతీ చైర్మన్ రామ్ రెడ్డి ఐడిహెచ్ అరుణ, మాడుగుల మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహారెడ్డి అలాగే సుధాకర్ కంపెనీ స్టేట్ కోఆర్డినేటర్ ఉపేందర్.ఉద్యాన శాఖ అధికారి నవీన, హెచ్ఇవో సీతారాం,నాగేష్.సుధాకర్ కంపెనీ డిసిటి సత్యనారాయణ పాల్గొన్నారు.స్ప్రింక్లర్ యూనిట్లో 65% సబ్సిడీలు రైతులకు అందుబాటులో ఉన్నాయి రైతులు 8770 డిడి కట్టినట్లయితే వారికి స్పీకర్ యూనిట్‌లో అర్హత ఉన్న వాళ్లకి మంజూరు చేయబడతాయనీ ఉద్యాన అధికారులు తెలి పారు ఈ కార్యక్రమంలో రైతులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు టీవీల వితరణ



**వాస్తవం : రాజేంద్రనగర్**

ది సిటీజన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక చైర్మన్ సీతారాం ధూళిపాళ దంపతుల ఆర్థిక సహకారంతో పుప్పాలగూడ మండల పరి షత్ ప్రాథమిక పాఠశాలకు రెండు టీవీ లను అందజేయడం జరిగింది. సేవా దృక్పథంతో విద్యార్థులకు చేయూతను అం దించాలనే ఉద్దేశ్యంతో తన వంతు సహాయంగా ఎలక్ట్రానిక్ పరికరాలను అందించడం జరిగిందని సీతారాం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నివాస సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను స్థా నికులు ఘనంగా సన్మానించారు. అనంతరం శుభాకాం క్ష లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపేంద్రనాథ్ రెడ్డి,రాజ్ కుమార్,గుట్టమీది నరేందర్,అందె లక్ష్మణ్ రావు,షేక్ ఆరిఫ్, సుమనళిని,సంగం శ్రీకాంత్,జైరామ్,సుమన్,బాబురావు, శ్రీబాబు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఆది శ్రీనివాస్‌ను కలిసిన**

# కాంగ్రెస్ నాయకులు



**వాస్తవం : చందుర్తి**

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడ ిగా ఎన్నికైన పసుల ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మె ల్యే ఆది శ్రీనివాస్ ను మంగళవారం కలిశారు. నూతనం గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రణయ్ కుమార్ ను ప్రభుత్వ విప్ శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముసుకు ముకుంద రెడ్డి,మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గసికంటి ప్రభాకర్, నాయకులు లాందే తిరుపతి, లింగంపల్లి సత్త య్య, పల్లి ప్రశాంత్ గౌడ్,లింగంపల్లి హన్మంత్,గొర్రె సంతో ష్, ఎదురుగట్ల అజయ్, లాందే సత్తయ్య, బంటు శంకర్, రేగుల నారాయణ, గడ్డం దేవయ్య, రేగుల వెంకటేశం, పసు ల సంతోష్, పడమటి మధు, సిరిసిల్ల ఆశయ్య, కట్కూరి రవి, పడమటి గంగారం, లాందే నందయ్య పకిడే ఉదయ్, గసికంటి సంతోష్, గడ్డం అన్వేష్ గౌడ్, కట్కూరి దేవానం దం, తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్‌ను అవమానించిన**

## హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి

**గుర్రంపల్లి శ్యామల్ రాజ్**

**వాస్తవం : రాజేంద్రనగర్**



భారత రాజ్యాంగ నిర్మాత డా క్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అను చిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించిన హమారా ప్రసాద్ పై చట్టపరమైన చర్య లు తీసుకోవాలని తెలంగాణ బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రంపల్లి శ్యామల్ రాజ్ పోలీసులను కోరారు.ఈ మేరకు మంగ ళవారం రాజేంద్రనగర్ సిఐని కలిసి ఫిర్యాదు చేశారు.ఇ లాంటివారు సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగి స్తున్నారన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టే వారిపై ఉక్కు పా దం మోపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోట్ల మం ది అంబేద్కర్ ప్రజానీకాన్ని అవమానపరిచే విధంగా సామా జిక మాధ్యమాలలో హమా రా ప్రసాద్ దుష్ప్రచారం చేయ టం సిగ్గుచేటన్నారు.అతని పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# తెలంగాణ సాయుధ పోరాటంతోనే ఈ ప్రాంతానికి విముక్తి

**సిపిఐ సీనియర్ నేత చాడ వెంకటరెడ్డి**

**ఇందుర్తి ప్రాంత ప్రజల కోసం ప్రాణాలర్పించింది కమ్యూనిస్టులే**

**వాస్తవం : చిగురుమామిడి**

కమ్యూనిస్టు పార్టీ నేతల ప్రాణ త్యాగాల మూలంగా తెలంగాణ ప్రాంతం విముక్తి కాబడిందని,రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల సాక్షిగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యిందని,ఆ మహత్తర పోరాటాన్ని వక్రీకరిస్తే సిపిఐ చూస్తూ ఊరుకోదని సిపిఐ సీనియర్ నేత,మాజీ ఎంఎల్ఏ చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ 11వ తారీఖు నుంచి 17వ తారీఖు వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సిపిఐ చిగురుమామిడి మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఇందుర్తి, గునుకులపల్లె,ఓగులాపూర్, గాగిరెడ్డిపల్లె,నవాబుపేట,చిగురుమామిడి,రేకొండ,బొమ్మనపల్లి గ్రామాలలోని అమరులైన వీరుల స్మారక స్థూపాల వద్ద సిపిఐ నాయకులతో చాడ వెంకటరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.పార్టీ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెట్టి చాకిరీ విముక్తి కోసం,బానిసత్వానికి వ్యతిరేకంగా,ఆకలి మంటలు,ఆర్తనాదాలు,అణచివేతలకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం దాస్య శృంఖలాల విముక్తి కోసం పుట్టిందే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని పేర్కొన్నారు.భారత దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే నిజాం నవాబుల పరిపాలనలో కొనసాగుతున్న హైదరాబాద్ సంస్థానానికి అప్పుడు స్వాతంత్ర్యం రాలేదన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది కమ్యూనిస్టులు పోరాటం చేశారని,హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న నిజాం నవాబులు దేశ్ ముఖ్లు రజాకార్ల చేతిలో చితికి పోతున్న ప్రజల మాన,ప్రాణాలను కాపాడుకోవడం కోసం నిజాం పరిపాలన అంతం కోసం 1947 సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుద రైతాంగ పోరాటానికి బద్దం ఎల్లారెడ్డి,రావినారాయణరెడ్డి,మక్దుం మొయుద్దీన్ లు పిలుపునిచ్చారని వారి పిలుపుతోనే వేలాది గ్రామాలలో లక్షలాదిమంది సాయుధ పోరాటానికి ముందుకు వచ్చారన్నారు.అనభేరి ప్రభాకర్ రావు,సింగిరెడ్డి భూపతి రెడ్డిల కమ్యూనిస్టు దళం ఈ ప్రాంతంలో అనేక గ్రామాల్లోని ప్రజలను చైతన్య పరుస్తూ ఎన్నో సంఘాలు నిర్మించి నిజాం రజాకార్ పోలీసులకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలు చేశారన్నారు.వెట్టిచాకిరీ రద్దు చేయాలని,బానిసత్వం పోవాలని,దున్నేవాడికే భూమి వంటి నినాదాలతో అనేక కార్యక్రమాలతో ఊరువాడ ఉప్పెనలా ఉద్యమించారని గుర్తు చేశారు.వీరోచితంగా సాగిన ఆ మహత్తర పోరాటంలో 3,000 గ్రామాలు విముక్తి లభించిందన్నారు.4500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారని,10 లక్షల ప్రభుత్వ భూములను పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని చాడ తెలిపారు.కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న సాయుధ పోరాటం మరింత ఉధృతమవుతున్న తరుణంలో నైజాం నవాబు ఆనాటి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందన్నారు.ఇందుర్తి ప్రాంతంలో ప్రజల కోసం పనిచేసింది కేవలం కమ్యూనిస్టులే అన్నారు.దొంగ అప్పు పత్రాలు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న రంగారెడ్డి దొరకు వ్యతిరేకంగా ముస్కురాజిరెడ్డి గునుకుల జనార్ధన్ రెడ్డి కూన ముత్తయ్య లాంటి అనేకమంది రంగారెడ్డి దొరకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి అప్పు పత్రాలను తగలబెట్టిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కరీంనగర్ జిల్లా సిపిఐ నేతలు అగ్రభాగాన నిలిచారని, ఉద్యమ సేనాని,కరీంనగర్ మొట్టమొదటి పార్లమెంట్ సభ్యుడు బద్దం ఎల్లారెడ్డితో పాటు సిపిఐ కరీంనగర్ జిల్లా నేత అనభేరి ప్రభాకర్ రావు లాంటి ఎంతోమంది గొప్ప నేతలు సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు.కమ్యూనిస్టు పార్టీ కంచుకోట పోరాటాల పుట్టినిల్లు ఇందుర్తి ప్రాంతమని ప్రజల కోసం జీవించి వారి ప్రాణాలను సైతం త్యాగం చేసిన వీరు






లెందరో ఉన్నారన్నారు.వారి ఆశయాలను,లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతీ ఒక్క సిపిఐ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,కొయ్యడ సృజన్ కుమార్,న్యాలపట్ల రాజు,ఇప్టా జాతీయ కౌన్సిల్ సభ్యులు కవ్వంపెల్లి స్వామి,జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి,అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి,బోయిని పటేల్,తేరాల సత్యనారాయణ ల,ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్నం లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి వరుకోలు సదానందం,దుడ్డేల సమ్మయ్య,ఎజ్జ రాజయ్య,సిపిఐ మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ,పైడిపెల్లి వెంకటేష్,సీనియర్ నాయకులు ముద్రకోల రాజయ్య,మాజీ సర్పంచ్ గోలి బాపురెడ్డి,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు మహమ్మద్ ఉస్మాన్ పాషా,మంద ఎల్లయ్య,ఎలగందుల రాజు,చెప్యాల శ్రీనివాస్,అనుపోజు జనార్ధన్,ఇల్లందుల రాజయ్య,కయ్యం తిరుపతి,నీల వెంక న్న,అందె సంపత్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా చేపట్టాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పెన్షన్ దరఖాస్తుల పరిశీలనపై అధికారులతో సమీక్ష**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

చేయూత సామాజిక భద్రత పెన్షన్ల పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా, పారదర్శకంగా పరిశీలించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.చేయూత పెన్షన్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన పకడ్బందీగా చేపట్టడం, తదితర అంశాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..బుధవారం నుంచి ఈ నెల 25 వ తేదీ వరకు పెన్షన్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టడం జరుగుతుందని తెలిపారు.చేయూత పెన్షన్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. దరఖాస్తుదారుల నివాస స్థితి, సామాజిక-- ఆర్థిక పరిస్థితులు, పెన్షన్ కేటగిరీ, అర్హత ప్రమాణాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించాలని ఆదేశించారు.అర్హత ఉన్న దరఖాస్తులను స్పష్టంగా గుర్తించడంతో పాటు,అనర్హత ఉన్న దరఖాస్తులకు నిర్దిష్ట కారణాన్ని చేయూత వెరిఫికేషన్ మొబైల్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.వితంతువులు,ఒంటరి మహిళలు, దివ్యాంగులు(తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా) గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, దయాలసిస్ బాధితులు మొత్తం ఏడు రకాలకు సంబంధించిన దరఖాస్తు దారులు సమర్పించిన పత్రాలు అన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయా లేవా అనే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.వితంతు మహిళల కోసం భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఒంటరి మహిళలు అయితే గ్రామాల్లో 30 ఏండ్ల వయసు, పట్టణాల్లో 35 ఏండ్ల వయసు ఉండాలని స్పష్టం





చేశారు.వీరికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు ధృవీకరణ చేయాల్సి ఉంటుందని తెలిపారు. గీత కార్మికులు 50 ఏండ్ల వయసు ఉండాలని, ఎక్సైజ్ శాఖ అధికారుల ధ్రువీకరణ పత్రంతో పాటు, గీత కార్మికుల సొసైటీలో సభ్యులుగా ఉండాలని స్పష్టం చేశారు. నేత కార్మికులు 50 ఏండ్ల వయసు ఉండాలని, హ్యాండ్ లూమ్, టెక్స్ టైల్స్ శాఖ వారి గుర్తింపు పత్రం ఉండాలని తెలిపారు. ఫైలేరియా బాధితులు వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ధ్రువీకరణ పత్రం ఉండాలని, డయాలసిస్ బాధితులు ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్న వివరాలు ఉండాలని సూచించారు.దివ్యాంగులకు సదరం శిబిరం ద్వారా మంజూరు అయిన 40 శాతం వైకల్య ధ్రువీకరణ యూడీఐడీ పత్రం,చెవిటి వారికి 51 శాతం వైకల్య ధ్రువీకరణ యూడీఐడీ పత్రం ఉండాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేయూత పెన్షన్ ప్రయోజనం అందేలా పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ,హ్యాండ్ లూమ్, టెక్స్ టైల్స్ ఎడి సంతోష్, డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ జి ఏంజెలా ఆల్బర్ట్, తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వేకు రైతులు సహకరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**ఎల్లారెడ్డిపేట మండలం సింగారంలో భూముల రీ సర్వే పై గ్రామసభ నిర్వహణ**




**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

భూముల రీసర్వే కు రైతులు సహకరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ కోరారు. భూముల రీసర్వే ప్రక్రియ తదితర అంశాలపై ఎల్లారెడ్డిపేట మండలం సింగారంలో భూముల రీ సర్వే పై మంగళవారం గ్రామసభ నిర్వహించగా, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.... భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా సేకరించాలని, రోజూ వారీగా లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో సర్వే చేసే ముందు జీపీఓలు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఏ ఏ సర్వే నంబర్ భూముల సమాచారం చేరవేయాలని ఆదేశించారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. సర్వే పై ఎలాంటి అపోహలు వద్దని, రైతులు సర్వేకు పూర్తిస్థాయిలో సహకరించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో మనోహరాబాద్

## కాలనీలు రోడ్లు ధ్వంసం
## నిలిచిన మురుగునీరు
## పారిశుద్ధ్యం కరువు






**వాస్తవం : మనోహరాబాద్**

మండల కేంద్రమైన మనోహరాబాద్ లోని పలు కాలనీలు కనీస అభివృద్ధికి కూడా నోచుకోక తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నాయి.మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపై రోజుల తరబడి నిలిచిపోతోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి నెలకొంది.కాలనీల్లో రహదారులు అధ్వానంగా మారడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మరోవైపు పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టకపోవడంతో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరిగిపోయి పరిసరాలు అధ్వానంగా మారాయి.వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీల్లో నెలకొన్న సమస్యలను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పూర్తిస్థాయిలో పరిష్కారం లభించడం లేదని స్థానికులు వాపోతున్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్ల మరమ్మతులు, మురుగు కాలువల నిర్మాణం,పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు.కాలనీల అభివృద్ధిపై అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# షాపింగ్ మాల్స్‌లో కార్మికులకు దోపిడీ

## కనీస వేతనాలు కరువు
## వేలాది మంది కార్మికులకు అండగా
## రంగంలోకి ఏఐసిటీయు



**వాస్తవం : వరంగల్ జిల్లా ప్రతినిధి**

వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ కమిషనర్ ఎం. భార్గవ్‌ని, ఏఐసిటీయు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి, జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌లు,మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు.ఈ సందర్భంగా వారు వరంగల్ జిల్లాలోని మండల కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లోని షాపింగ్ మాల్స్ లో పనిచేస్తున్న కార్మికులు, ఏనుమాముల మార్కెట్ ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేస్తున్న మైగ్రేట్ వర్కర్ల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.షాపింగ్ మాల్స్ లలో వందలాది మంది కార్మికులు పనిచేస్తున్నప్పటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదని, బోనస్, సర్వీసు భద్రత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే ఇండస్ట్రియల్ ఏరియాలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం, గుర్తింపు కార్డులు, ఎస్ ఫామ్స్, బోనస్, పని భద్రత లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యాజమాన్యాలను వేతనం పెంచమని అడిగితే ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే తనిఖీలు చేపట్టి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఏఐసిటీయు నాయకులు తెలిపారు.

## టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా

# నియమితులైన ధోనే వెంకటేశ్వరరావుకి ఘన సన్మానం



**వాస్తవం : బెజ్జంకి**

రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన ధోనే వెంకటేశ్వర రావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్ రావుకు ఘనంగా సన్మానించారు.పిఏసిఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర స్థాయిలో బెజ్జంకి గ్రామానికి చెందిన డివి రావుకు రావడం సంతోషంగా ఉందని,కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు చేరవేసే విధంగా మరియు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు ఆడుకుని నర్సింగరావు, గంగాధర రామచంద్రం, టౌన్ అధ్యక్షులు కత్తి రమేష్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, ఇప్పిల్ల ఐలయ్య,పర్ష సంతోష్,బండి వేణు,ఆయిలేని మహేందర్ రెడ్డి,పురుమ నారాయణ రెడ్డి,గుండని ఎల్లయ్య,సంగ రమేష్, గుబురే చంద్రం,కర్రావుల శంకర్,దొమ్మట శ్రీహరి, మహంకాళి మోహన్,నిషాని అనిల్,రొడ్డ ఐలయ్య పాల్గొన్నారు.

## స్వాతి నక్షత్రం సందర్భంగా

# గిరి ప్రదక్షిణ




**వాస్తవం : బెజ్జంకి సెప్టెంబర్ 15**

బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ముఖద్వారం నుంచి ప్రారంభమైన ప్రదక్షిణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ఆధ్యాత్మికానందాన్ని పొందారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనడం ద్వారా దైవానుగ్రహం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు భజనలు, నామస్మరణల మధ్య ప్రదక్షిణ పూర్తి చేశారు. ప్రతినెల స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం 6.20 గంటలకు గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్లు సర్పంచ్ బొల్లం శ్రీధర్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో గిరి ప్రదక్షణలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సర్పంచ్ బొల్లం శ్రీధర్ భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భూ భారతి

# రీ సర్వే అవగాహన సదస్సు





**వాస్తవం : చిగురుమామిడి**

మండలంలోని కొండాపూర్‌లో మంగళవారం భూ భారతి రీ సర్వే అవగాహన సదస్సును రెవెన్యూ అధికారులు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు కరీంనగర్ ఎడి కిషన్ రావు,కరీంనగర్ డిఐ శ్రీనివాస్,తహశీల్దార్ కె కనకయ్య,మండల సర్వేయర్ బాల మురళీకృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ భారతి రీ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశాన్ని గ్రామ ప్రజలకు రైతులకు వివరించారు. కొండాపూర్ గ్రామ పరిధిలో మొత్తం సర్వే నెంబర్లు 381 ఉన్నాయని 1054 ఎకరాల 33 గుంటల భూమి ఉందని ప్రభుత్వ సర్వే నెంబర్లు 16 కాగా ప్రభుత్వ భూమి 83 ఎకరాల 24 గుంటల విస్తీర్ణం,గ్రామకంఠం విస్తీర్ణం 8 ఎకరాల 14 గుంటలు,మొత్తం పట్టా భూమి సర్వే నెంబర్లు 365 కాగా మొత్తం పట్టా భూముల విస్తీర్ణం 951 ఎకరాల 20 గుంటల భూమివివరాలను తెలిపారు.భూమి ప్రతి సర్వే నెంబరు,భూ విస్తీర్ణం రీ సర్వే చేయబడుతుందని గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ భూ భారతి అవగాహన సదస్సు సందర్భంగా రైతులు అడిగిన భూ సమస్యలకు రెవెన్యూ అధికారులు వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార్క రాజు కుమార్ గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# అట్టడుగులో ఉన్న భారత్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే మోడీలక్ష్యం

**ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

**వాస్తవం : అందోల్**



అన్ని దేశాల కంటే అట్టడుగులో ఉన్న భారత్ను నంబర్ వన్ స్థానంలో చూడడమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం అని దానికోసం సెలవు లేకుండాఅహర్నిశలు కృషి చేస్తున్నార ని, ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. మంగళవారం జోగిపేట లోని ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లా డారు. 25 సంవత్సరాల ప్రధానమంత్రి జర్నీ ని వేడుకలు చేసుకోవాలని ఉద్దేశంతో ఎమ్మెల్సీ అంజిరెడ్డి వివిధ నియోజకవర్గాలు తిరుగుతున్నారు ఇందులో భాగంగా నే జోగిపేటలో సమావేశం ఏర్పాటు చేశారు. 12/2 సంవత్స రాలు సీఎంగా 12/2 సంవత్సరాలు పీఎం గా జర్నీ చేస్తున్న నరేంద్ర మోడీకి ఇంకా ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసా దించాలని కోరారు. 2047 కల్లా వికసిత భారత దిశగా ప్ర ధాని అడుగులేస్తున్నారన్నారు. ఒక పీఎం గా కాకుండా ఒక ప్రధాన సేవకుడుగా పని చేస్తున్నారన్నారు. ఇదివరకే ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు అన్నారు మాక పేడ్ ద్వారా చెట్లు నాటే కార్యక్రమం ఇందులో ఇటీవల బ్రిక్స్ కార్యక్ర మంలో కూడా ఆయా దేశాల ప్రతినిధులతోచెట్లు నటించా రన్నారు. సెప్టెంబర్ 17 ను అధికారికంగా ప్రభుత్వమే జరు పలన్నారు.ప్రజలకు జీరో అకౌంట్ తెచ్చి వారి ఖాతాలలో డ బ్బులు వేస్తున్నారు అన్నారు పి ఎం బీమా సురక్షబీమా ద్వారా ఎందరో లబ్ధి పొందుతున్నారు అన్నారు. పీఎం కిసాన్ ద్వారా రైతుల ఖాతాలో డబ్బులు వేస్తున్నారన్నారు. ఎస్సీ కాలనీలకు 20000 లోను, ముద్ర ద్వారా చిన్న వ్యాపారులకులోను ఇలా ఎందరికో ఆదుకుంటున్నారన్నారు. కరోనాలోసైతం ఎన్నో దేశాలకు సా హాయ సహకారాలు అందించామన్నారు. కరెం టును గ్రేట్ ద్వార సప్లై చేస్తున్నామన్నారు ఎన్ని చేస్తున్న ఆయ నకు ఆయన చల్లగా ఉండాలని నెల రోజుల కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదా వరి సీనియర్ రాష్ట్ర నాయకులు విట్టల్,అనంతరావు కులకర్ణి, చంద్రశేఖర్, నియోజకవర్గం నాయకులు రమేష్,నాయకులు ప్రభాస్,జోగినాథ్,జగన్నాథ్,రాములు,బసవ రెడ్డి,నవాబు గారి భూమయ్య, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ

**ఇద్దరు లబ్దిదారులకు రూ.82 వేల ఆర్థిక సహాయం**

**వాస్తవం : మనోహరాబాద్**



ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలు స్తుందని కళ్లకల్ గ్రామ సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్ అన్నారు.మనోహరాబాద్ మండలంలోని కళ్లకల్ గ్రామా నికి చెందిన చీర్ల బిక్షపతి,వడ్ల ఈశ్వరయ్య కొంతకాలం క్రితం అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందారు.చికిత్సకు అయిన ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు.మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు సహకారంతో వారి దరఖాస్తులు మంజూరు కావ డంతో ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని విడుదల చేసింది.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం లబ్ధిదారుల కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.చీర్ల బిక్షపతికి రూ.60 వేల విలువైన చెక్కు,వడ్ల ఈశ్వరయ్యకు రూ.22 వేల విలువైన చెక్కును అందించారు.ఇద్దరు లబ్ధిదారులకు కలిపి మొత్తం రూ.82 వేల ఆర్థిక సహాయం అందింది.ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సం క్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అనా రోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బం దులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న సహాయం ఎంతో ఆరటనిస్తోం దన్నా రు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అం దేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తార ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళ్ళకల్ గ్రామ సర్పంచ్ మ ద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపా ధ్యక్షులు ఎరుకుల నరసింహ,మనోహరాబాద్ మండల అధ్య క్షుడు జూపల్లి మల్లారెడ్డి,కళ్లకల్ గ్రామ అధ్యక్షుడు జోన్నోజి రంగాచారి,నాయకులు నరేందర్ రెడ్డి,దండు సత్యనారాయణ, పసుల రమేష్,రామ్ చందర్,అమరేందర్,అన్వర్,తదితరులు పాల్గొన్నారు..

# దేవాదాయ భూములను దేవునికే ఉంచుదాం

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని వివిధ దేవాలయాలకు దీప, ధూప, నైవేద్యాల నిర్వహణ కోసం కేటాయించిన దేవా దాయ భూములను పరిరక్షించాలని బీజేపీ నాయకులు డి మాండ్ చేశారు. గత పాలకుల హయాంలో దేవాలయ భూ ముల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఇప్పటికే కరీం నగర్ దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిప త్రం సమర్పించినట్లు తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్తులు ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.దేవాలయాలకు చెందిన భూములు ఆయా దేవా లయాలకే చెందాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్‌ను కలిసి బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. దేవా దాయ భూములను గుర్తించి వాటిపై హెచ్చరిక బోర్డులు ఏ ర్పాటు చేయాలని, భూములను కబ్జాల నుంచి కాపాడేం దుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఎల్లారెడ్డిపే టలోని రావిచెట్టు హనుమాన్ దేవాలయం, కేశపల్ల హనుమా న్ ఆలయం, పురాతన శివాలయం, రుక్మిణీ సమేత వేణుగో పాలస్వామి ఆలయాలకు సంబంధించిన మాన్యం, పంతులు ఇనాం భూములు కలిపి సుమారు 37 ఎకరాల 30 గుంట లు ఉన్నట్లు నాయకులు తెలిపారు. అయితే ప్రస్తుతం క్షేత్రస్థా యిలో సుమారు మూడు ఎకరాల భూమి మాత్రమే కనిపిస్తోం దని, మిగతా భూమి కబ్జాకు గురైనట్లు ఆరోపించారు. ముఖ్యంగా వేణుగోపాలస్వామి ఆలయానికి సంబంధించిన భూములపై సమాచార హక్కు చట్టం ద్వారా పొందిన వివరా ల ప్రకారం 37 ఎకరాల 30 గుంటల భూమి ఉన్నట్లు తెలి సిందని, అందులో సుమారు 30 ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు ఆరోపించారు. ఈ విషయంపై రెవెన్యూ, దేవాదా య శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని కోరారు.దేవాదాయ భూములను స్వాధీనం చేసుకుని దేవాలయాల ఆధీనంలోకి తీసుకురావాలని, అక్ర మాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం వెనుక ఎంతటి రాజకీయ పలుకుబడి ఉన్నా అధికారులు నిష్పక్ష పాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. తహసీల్దార్, ఎంపీడీవో, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దేవాలయ భూములను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు.

**వినాయక మండపానికి**

# సౌండ్ సిస్టం వితరణ

**లింగాల శ్రీనివాస్**



**వాస్తవం : బెజ్జంకి**

బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల శ్రీని వాస్ అంబేద్కర్ నగర్‌లో మంగళవా రం గణేష్ మండ పానికి సౌండ్ సిస్టమ్ వితరణ చేసారు.వినా యక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సందర్భంగా సౌండ్ సిస్ట మ్‌ను ఉత్సవ కమిటీ సభ్యులకు అందించారు.ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ వినాయక నవ రాత్రోత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, వి ఘ్నేశ్వ రుని ఆశీస్సులతో ప్రజలందరి విఘ్నాలు తొలగాలని ప్రజ లందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు మరియు గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లు

**సెప్టెంబర్ 30 వరకు పొడిగింపు**

**వాస్తవం : హుస్నాబాద్**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపె న్ యూనివర్సిటీలో 2026 – 27 విద్యా సంవత్సరానికి గా ను అడ్మిషన్లు పొందడానికి సె ప్టెంబ ర్ 30 వరకు పొడిగిం చినట్లు హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజ యగిరి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. కాగా బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో చేరగోరు విద్యార్థులు స్టడీ సెంటర్ కోడ్ 174, హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోఆర్డినేటర్‌గా వ్యవహ రిస్తున్న డాక్టర్ వద్దాల చంద్రమౌళిని సెల్ నెంబర్ 8897 402310 లో గాని లేదా జూనియర్ అసిస్టెంట్ సదానం దం సెల్ నెం బర్ 9703969348 లో గాని సంప్రదించి అడ్మిషన్ ప్రక్రి యలో కావాల్సిన సహాయ సహకారాలు పొం దాలని పేర్కొ న్నారు. దరఖాస్తులు చేసుకోవాల్సిన విద్యార్థు లు ఎస్ ఎస్ సి మెమో, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో లతో సంప్రదించాలని కోరారు.

**దాచారంలో**

# కొత్త పెన్షన్ దరఖాస్తుల పరిశీలన



**వాస్తవం : బెజ్జంకి**

ప్రభుత్వం అర్హులైన కొత్త పెన్షన్ దారుల నుండి దరఖాస్తులు స్వీకరించిన సందర్భంగా మంగళవారం మండలంలోని దా చారం గ్రామం నుండి దరఖాస్తు చేసుకున్న వితంతువు లు, వికలాంగులు,గీత కార్మికులు,ఒంటరి మహిళల ద్వారా వచ్చిన దరఖాస్తు పత్రాలను ఎంపీడీవో కడవేర్గు ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ సతీష్ రెడ్డిలు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అర్హులైన వారికే ప్రభుత్వం మంజూరు చేసే పెన్షన్లు వస్తాయని స్పష్టం చేశా రు.ఈ కార్యక్రమంలో దాచారం గ్రామ సర్పంచ్ బైరి మా నస రాజేందర్ ఉప సర్పంచ్ దీటి బాల నర్సు సెక్రటరీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకు మరో ముందడుగు

### నూతన కుళాయిలను ప్రారంభించిన శాసనసభ సభ్యులు రాజ్ ఠాగూర్, కార్పొరేటర్ నెలకంటి రాము



**వాస్తవం : గోదావరిఖని**

ఈరోజు స్థానిక 38వ డివిజన్ లోని మంచినీటి సరఫరాకై వేసినటువంటివి కులాయిల ప్రారంభోత్సవం జరిగింది రామగుండం శాసనసభ సభ్యులు రాజ్ ఠాగూర్ మఖాన్ సింగ్ నగర మేయర్ మహంకాళి స్వామి స్థానిక కార్పొరేటర్ నీలకంటి రాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు స్థానిక కార్పొరేటర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ 100 కోట్ల నిధులతో రామగుండం నియోజకవర్గం లోపల మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని వాడవాడను ప్రతి డివిజన్లో ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు శాసనసభ సభ్యులు మఖన్ఖఅ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ మంచినీటి సరఫరాకు సంబంధించిన ప్రతి కార్యక్రమం ప్రణాళిక బద్ధంగా ప్రతి ఇంటికి నేరుచేరే విధంగా 100 కోట్ల నిధులతో చేస్తున్నామన్నారు. ప్రతి వాడలో సెంట్రల్ డ్రైనేజ్ అదేవిధంగా మంచినీటి లైను వేసిన తర్వాత సిసి రోడ్లు వేయిస్తున్నామని రోడ్లు వేసిన తర్వాత మళ్లీ డ్రైనేజీ కోసం మంచినీటి లైన్ కోసం రోడ్లు తవ్వి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం మా ప్రభుత్వ పాలసీ కాదని తెలిపారు. నిర్మాణాత్మకంగా చేసే ఏ పనైనా క్వాలిటీగా ఉండాలని 50 సంవత్సరాలు పాటు రోడ్లు చెక్కుచెదరకూడదని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అడ్డాల గట్టయ్య, ముస్తఫా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోటరాజు డివిజన్ అధ్యక్షులు పంజలా ఆంజనేయులు మాజీ కౌన్సిలర్ కవ్వంపల్లి కనకలక్ష్మి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రజిత వడ్ల నారాయణ ఆర్ఎస్ మెడికల్ స్టోర్స్ శ్రీనివాస్ బస్తివాసులందరూ పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**వాస్తవం : బెజ్జంకి**

సిద్దిపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బెజ్జంకి మండలంలోని ఉపాధ్యాయులకు ఎస్టీయూ ఆధ్వర్యంలోమంగళవారం ఘనంగా సన్మానించారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు ఎండీ షాబుద్దీన్,ఎంపీపీస్ లక్ష్మీపూర్ ,ఎన్ మాధవి లత, జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ బెజ్జంకి పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు సన్మానించారు.బెజ్జంకి మండలం నుండి ఇద్దరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు.దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని , సమజ నిర్మాతలు ఉపాధ్యాయులని పేదరికాన్ని రూపుమాపేది చదువు ఒకటి మాత్రమేనని, దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ఆర్థిక కార్యదర్శి రామంచ రవీందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, బెజ్జంకి మండల శాఖ అధ్యక్షులు నా రోజు శంకరాచారి, ప్రధాన కార్యదర్శి యాలాల రాజమల్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఓ నాగయ్య, ఉపాధ్యాయులు డీటీఫ్ రాష్ట్ర బాధ్యులు బి ప్రవీణ్ కుమార్, ఎన్ రాములు, విజయలత ,సరిత, తదితరులు పాల్గొన్నారు.

